# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | మంగళవారం | 01-07-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:110 | పేజీలు: 4 | వెల: రూ.1/-


**రాజా సింగ్ రాజీనామాతో రాజుకున్న వివాదం**

సోమవారం జరిగిన బీజేపీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఎమ్మెల్యే రాజా సింగ్ తన మద్దతుదారులతో కలిసి నాంపల్లిలోని పార్టీ కార్యాలయానికి వెళ్లారు. అయితే, తన అనుచరులను బెదిరించారని, నామినేషన్ వేయకుండా అడ్డుకున్నారని ఆరోపిస్తూ ఆయన పార్టీకి తన రాజీనామాను ప్రకటించారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఆ పార్టీలోని కొందరు పెద్దలకే ఇష్టం లేదని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు.

**పాశమైలారం ప్రమాద ఘటన..**

సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామిక వాడలో జరిగిన ఘోర అగ్ని ప్రమాదంపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దురదృష్టకర ఘటనపై తక్షణమే స్పందించిన ఆయన, సహాయక చర్యలను పర్యవేక్షించేందుకు ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఈ కమిటీకి నేతృత్వం వహించనున్నారు.




# పాశమైలారం పరిశ్రమలో పేలుడు

## ఫ్యాక్టరీ పేలుడులో ఎనిమిది మంది మృతి..

- ఫ్యాక్టరీలో చెల్లాచెదురుగా పడిపోయిన కార్మికులు
- పేలుడు ధాటికి కుప్పకూలిన రియాక్టర్ షెడ్
- శిథిలాల కింద మరికొంతమంది కార్మికులు!
- పేలుడు తీవ్రతకు రియాక్టర్ ఉన్న షెడ్డు మొత్తం కూలిపోయింది
- ప్రమాదం జరిగిన సమయంలో ఫ్యాక్టరీలో పెద్ద సంఖ్యలో కార్మికులు పనిచేస్తున్నారని వివరించారు.

హైదరాబాద్,జూన్30,(నిజం చెపుతాం) పాశమైలారం పారిశ్రామికవాడలో జరిగిన పేలుడులో ఎనిమిది మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. పేలుడు ధాటికి వంద మీటర్ల దూరం ఎగిరిపడ్డ కార్మికుల్లో ఐదుగురు అక్కడికక్కడే మరణించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరో ముగ్గురు కార్మికులు చనిపోయారని అధికార వర్గాలు తెలిపాయి. పేలుడు తీవ్రతకు రియాక్టర్ ఉన్న షెడ్డు మొత్తం కూలిపోయిందని, ఫ్యాక్టరీలో మంటలు ఎగిసిపడుతున్నాయని స్థానికులు తెలిపారు. ప్రమాదం జరిగిన సమయంలో ఫ్యాక్టరీలో పెద్ద సంఖ్యలో కార్మికులు పనిచేస్తున్నారని వివరించారు.

# పాశమైలారం ఘటనపై సీఎం రేవంత్ దిగ్భ్రాంతి

- క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం

- సంగారెడ్డి జిల్లా పాశమైలారంలో భారీ పేలుడు ఘటన
- సిగాచీ రసాయన పరిశ్రమలో పేలిన రియాక్టర్
- ప్రమాదంలో 8 మంది కార్మికులు దుర్మరణం
- ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విచారం, అధికారులకు ఆదేశాలు




హైదరాబాద్,జూన్30,(నిజం చెపుతాం) సంగారెడ్డి జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. పాశమైలారం పారిశ్రామిక వాడలోని సిగాచీ రసాయన పరిశ్రమలో సోమవారం ఘోర ప్రమాదం జరిగింది. పరిశ్రమలోని రియాక్టర్ ఒక్కసారిగా భారీ శబ్దంతో పేలిపోవడంతో ఎనిమిది మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.వివరాల్లోకి వెళితే... పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమలో రియాక్టర్ పేలడంతో పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. పేలుడు తీవ్రత ఎంత భారీగా ఉందంటే, ప్రమాద సమయంలో పనిచేస్తున్న కార్మికులు సుమారు 100 మీటర్ల దూరం వరకు ఎగిరిపడ్డారు. ఈ పెను విస్ఫోటనానికి ఉత్పత్తి విభాగం ఉన్న భవనం పూర్తిగా కుప్పకూలింది. సమీపంలోని మరో భవనానికి కూడా బీటలు వారాయి.

# బీజేపీ ఒక ప్రజాస్వామ్య పార్టీ




- అధ్యక్ష పదవికి ఎవరైనా నామినేషన్ వేయొచ్చని వెల్లడి
- అంతిమంగా అధిష్ఠానం నిర్ణయానికే కట్టుబడి ఉండాలని సూచన
- వచ్చే ఎన్నికల్లో గెలిచి తెలంగాణలో బీసీని ముఖ్యమంత్రిని చేస్తామని హామీ
- దళితుడిని ముఖ్యమంత్రి చేస్తామని చెప్పి బీఆర్ఎస్ మోసం చేసిందని విమర్శ
- పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



# బీజేపీకి రాజాసింగ్ రాజీనామా

- బీజేపీ సభ్యత్వానికి గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా
- రాష్ట్ర అధ్యక్ష ఎన్నికల వేళ సంచలన నిర్ణయం
- తన అనుచరులను బెదిరించారని తీవ్ర ఆరోపణ

హైదరాబాద్,జూన్30,(నిజం చెపుతాం) తెలంగాణ బీజేపీ పార్టీలో కీలక పరిణామం చోటుచేసుకుంది. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ పార్టీకి రాజీనామా చేశారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్ష పదవికి ఎన్నికలు జరుగుతున్న సమయంలోనే ఆయన ఈ నిర్ణయం తీసుకోవడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. పార్టీ నాయకత్వంపై తీవ్ర ఆరోపణలు చేసిన ఆయన, ఇకపై బీజేపీలో కొనసాగలేనని స్పష్టం చేశారు.వివరాల్లోకి వెళితే, రాష్ట్ర బీజేపీ అధ్యక్ష పదవి ఎన్నికల్లో పోటీ చేసేందుకు రాజాసింగ్ ఈ మధ్యాహ్నం తన మద్దతుదారులతో కలిసి నాంపల్లిలోని పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ క్రమంలో తన అనుచరులను కొందరు నేతలు బెదిరించారని ఆయన ఆరోపించారు. ఈ పరిణామంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఆయన, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తన రాజీనామా లేఖను కేంద్ర మంత్రి, ప్రస్తుత రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి పంపినట్లు తెలిపారు.

# నిరసనకారుల కాళ్లు విరగ్గొడితే రివార్డు..

- ఒడిశా సీఎం ఇంటి వద్ద కాంగ్రెస్ కార్యకర్తల నిరసన
- ఆందోళనకారుల కాళ్లు విరగ్గొట్టాలని సిబ్బందికి పోలీసు అధికారి ఆదేశం
- కాలు విరగ్గొట్టిన వారికి బహుమతి ఇస్తానని ప్రకటన
- పూరీ రథయాత్ర తొక్కిసలాట ఘటనపై కాంగ్రెస్ ఆందోళన
- పోలీసు అధికారి వివాదాస్పద ఆదేశాలు
- వివాదంపై స్పందించిన ఏసీపీ.. తన మాటలను వక్రీకరించారని వివరణ




2025-26 విద్యా సంవత్సరానికి ఇంజినీరింగ్

# ఫీజులు యథాతథం




- పాత ఫీజులనే కొనసాగిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు
- బీటెక్, ఎంటెక్ సహా అన్ని ఇంజినీరింగ్ కోర్సులకు వర్తించేలా నిర్ణయం
- ఫీజుల సమీక్షకు సమయం పట్టనుండటంతో ఈ చర్యలు
- ఎప్‌సెట్, ఈసెట్ విద్యార్థులకు భారీ ఊరట

# సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యం

- బీజేపీ బీసీ వ్యతిరేకి అని మరోసారి రుజువైందన్న మంత్రి పొన్నం
- అధ్యక్ష పదవికి బీసీ నేతను అడ్డుకున్నారంటూ తీవ్ర ఆరోపణ

## బీజేపీ ఒక ఫ్యూడల్ పార్టీ అని పొన్నం ఘాటు వ్యాఖ్యలు

హైదరాబాద్,జూన్30,(నిజం చెపుతాం) బీజేపీ మరోసారి తన బీసీ వ్యతిరేక వైఖరిని స్పష్టంగా బయటపెట్టుకుందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికల నేపథ్యంలో గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ రాజీనామా చేయడంపై ఆయన స్పందిస్తూ, ఆ పార్టీని ఒక ఫ్యూడల్ పార్టీగా అభివర్ణించారు. ఈ మేరకు సోమవారం ఆయన తన 'ఎక్స్' ఖాతా ద్వారా బీజేపీపై విమర్శలు చేశారు.

**బీసీ నేతను అడ్డుకున్నారు: పొన్నం**

బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం ఒక బీసీ నాయకుడు నామినేషన్ వేయడానికి ప్రయత్నిస్తే, ఆయనను నిరంకుశంగా అడ్డుకున్నారని పొన్నం ఆరోపించారు. నామినేషన్‌కు మద్దతు తెలిపిన వారిని సైతం భయభ్రాంతులకు గురిచేయడం బీజేపీ నియంతృత్వ ధోరణికి నిదర్శనమని ఆయన అన్నారు."ముగ్గురు బీసీ ఎంపీలు, ఎందరో సీనియర్ నాయకులు ఉన్నప్పటికీ, బీసీలకు అధ్యక్ష పదవి ఇవ్వడానికి బీజేపీకి మనసొప్పలేదు. గతంలో బీసీని ముఖ్యమంత్రిని చేస్తామని చెప్పి, కనీసం శాసనసభాపక్ష నేతగా కూడా అవకాశం ఇవ్వలేదు" అని పొన్నం విమర్శించారు.



# పిజిఆర్ఎస్‌కి 556 అర్జీలు...





కాకినాడ, 30 జూన్ (నిజం ప్రతినిధి): వివిధ సమస్యల పరిష్కార నిమిత్తం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి అర్జీనీ నాణ్యమైన పరిష్కారం అందివ్వాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార (పీజీఆర్ఎస్) కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, జేసీ రాహుల్ మీనా, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, ట్రైన్ ని కలెక్టర్ మనీషా, హౌసింగ్ పీడీ ఎన్ వి వి సత్యనారాయణ , జిల్లా పరిషత్ సీఈవో వివిఎస్ లక్ష్మణ్ రావు, జిజిహెచ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీధర్ , సిపిఓ త్రినాథ్ రావు, ఇతర అధికారులతో కలిసి హాజరై, జిల్లా చుట్టుప్రక్కల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు, అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు, కార్డులోని పేర్లు మార్పులు చేర్పులు, పింఛన్లు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, రీ సర్వే, ఆక్రమణలు తొలగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం వంటి అంశాలకు చెందిన మొత్తం 556 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి మాట్లాడుతూ ప్రజలలో సంతృప్తి స్థాయిని పెంచేలా పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందిన ప్రతి అర్జీనీ క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారించాలన్నారు. పరిష్కరించిన దరఖాస్తులను జిల్లా అధికారి ఆడిటింగ్ చేయాలని ఆయన సూచించారు. జిల్లా స్థాయి అధికారి ఆడిట్ చేసి తర్వాత వాటిని మరలా రాష్ట్రస్థాయిలో ఆడిట్ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. రాష్ట్ర స్థాయి ఆడిట్లో గుర్తించిన లోపాలపై సంబంధిత జిల్లా అధికారులకు మెమోలు జారీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఎక్కువ పిర్యాదులు రీ ఓపెన్ అయ్యే శాఖలు అధికారులు దరఖాస్తుల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి హాజరు కాలేకపోయిన అర్జీదారులు తమ అర్జీలను, వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చునని జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్జీ దార్లు తమ అర్జీల ప్రస్తుత స్థితికి సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి టోల్ ఫ్రీ నెంబర్ 1100 కి నేరుగా కాల్ చేయవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ కమిటీలు నిర్మించాలి ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జ్ రాజేశ్వరరావు

నిజం చెపుతాం న్యూస్:బిక్కవోలుప్రతినిధి జూన్:-30తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో జరిగిన ఏమార్పి ఎస్ మీటింగ్లో జిల్లా అంతటా ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీలు నిర్మించాలని జిల్లా ఇన్చార్జ్ బయ్యవరపు రాజేశ్వరరావు మాదిగ సూచించారు. అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలబద్రపురం గ్రామంలో ఆదివారం రాత్రి ఎమ్మార్పీఎస్, ఎంఈఎఫ్, ఇతర అనుబంధ సంఘాల నిర్మాణం గ్రామస్థాయి నుండి పటిష్ట పరిచే దిశగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతి గ్రామంలోనూ కమిటీలు నిర్మాణం చేసి ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాలను బలోపేతం చేయాలన్నారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాలు అలుపెరుగని సుదీర్ఘ పోరాటం చేసి వర్గీకరణ సాధించారని వర్గీకరణ ఫలాలను ప్రతి ఒక్కరు అందిపుచ్చుకోవాలన్నారు. జులై ఏడో తారీఖున ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని గ్రామాల్లో దండోరా దిమ్మలను ఏర్పాటు చేసి దండోరా జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఆరోజు కార్యక్రమానికి గ్రామ



ప్రజా ప్రతినిధులను, నాయకులను ఆహ్వానించి వారిని సత్కరించాలని చెప్పారు. సమానత్వంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గెడ్డం వినోద్ మాదిగ, సీనియర్ నాయకుడు కుందేటి వెంకటరమణ, నియోజకవర్గ ఇన్చార్జ్ దాసరి రవికుమార్, బుంగ రామారావు, ఎన్ చిన్న, అయినవిల్లి శేఖర్, డోకు బుర్ర సుబ్బారావు, నిర్మల కుమారి, చాపల సతీష్ కుమార్ ఇతర మండలాల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఫ్యాక్టరీ పేలుడులో ఎనిమిది మంది మృతి.. శిథిలాల కింద మరికొంతమంది కార్మికులు!

దీంతో శిథిలాల కింద మరికొంతమంది కార్మికులు చిక్కుకుని ఉంటారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో మృతుల సంఖ్య భారీగా పెరిగే అవకాశం ఉందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. కార్మికుల్లో పలువురి ఫోన్లు పనిచేయకపోవడంతో వారి కుటుంబ సభ్యుల్లో ఆందోళన నెలకొంది. ఇదిలా ఉండగా, పరిశ్రమ నుంచి వెలువడుతున్న ఘాటైన వాసనల కారణంగా పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.సిగాచీ కెమికల్ ఫ్యాక్టరీ లోపల పరిస్థితి భయానకంగా ఉందని, ఎక్కడ చూసినా కార్మికులు పడిపోయి కనిపించారని అధికారులు తెలిపారు. గాయపడిన వారిని చందానగర్, ఇస్నాపూర్‌లోని ప్రైవేటు ఆస్పత్రులకు తరలించారు. చికిత్స పొందుతున్న వారిలో మరికొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. 11 ఫైరింజన్లతో అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకు వచ్చేందుకు యత్నిస్తున్నారు. ఘటనాస్థలాన్ని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఎస్పీ పరితోష్ పరిశీలించారు.

# పాశమైలారం ఘటనపై సీఎం రేవంత్ దిగ్భ్రాంతి..

వివరాల్లోకి వెళితే... పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమలో రియాక్టర్ పేలడంతో పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. పేలుడు తీవ్రత ఎంత భారీగా ఉందంటే, ప్రమాద సమయంలో పనిచేస్తున్న కార్మికులు సుమారు 100 మీటర్ల దూరం వరకు ఎగిరిపడ్డారు. ఈ పెను విస్ఫోటనానికి ఉత్పత్తి విభాగం ఉన్న భవనం పూర్తిగా కుప్పకూలింది. సమీపంలోని మరో భవనానికి కూడా బీటలు వారాయి. ప్రమాదం జరిగిన వెంటనే ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ అలుముకుని భయానక వాతావరణం నెలకొంది. ఈ దుర్ఘటనలో మొత్తం ఎనిమిది మంది కార్మికులు మృతి చెందినట్లు అధికారులు ధ్రువీకరించారు. వీరిలో ఐదుగురు ప్రమాదం జరిగిన వెంటనే ఘటనాస్థలంలోనే ప్రాణాలు కోల్పోగా, తీవ్రంగా గాయపడిన మరో ముగ్గురు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. మరికొందరు కార్మికులు గాయపడినట్లు సమాచారం.రేవంత్ రెడ్డి స్పందనపాశమైలారం పేలుడు ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రమాదం గురించి తెలిసిన వెంటనే ఆయన ఉన్నతాధికారులతో మాట్లాడారు. శిథిలాల కింద చిక్కుకున్న కార్మికులను కాపాడేందుకు అవసరమైన అన్ని సహాయక చర్యలను తక్షణమే చేపట్టాలని ఆదేశించారు. గాయపడిన వారికి సాధ్యమైనంత మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. సీఎం ఆదేశాల మేరకు అధికారులు సహాయక చర్యలను ముమ్మరం చేశారు. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.

# మౌలిక వసతుల కల్పనకు కృషి





**- ఎమ్మెల్యే నానాజీ**

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో( రామరాజు) జూన్ 30:-నియోజకవర్గ పరిధిలో అన్ని ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యతనిస్తూ దశలవారీగా అభివృద్ధి చేయనున్నట్లు కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు పంతం నానాజీ పేర్కొన్నారు. స్థానిక 50 వ డివిజన్ లలిత నగర్ కాలనీలో కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ప్రగతి పూర్వక రాష్ట్రంగా తీర్చిదిద్దాలనేది కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు గ్రామాలకు ఉపాధి హామీ పథకం, 15వ ఆర్థిక సంఘం, స్టాంప్ డ్యూటీ నిధులు విడుదల అవుతుండడంతో పల్లెల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. నగరపాలక సంస్థ పరిధిలో అభివృద్ధికి నిధుల కొరత ఉన్నందున అనుకున్న మేర అభివృద్ధి జరగడంలేదన్నారు. త్వరలోనే లలిత నగర్ కాలనీలో రోడ్లు, డ్రైన్లు, పార్కు అభివృద్ధి చేయనున్నట్లు ఎమ్మెల్యే నానాజీ హామీనిచ్చారు . అనంతరం ఎమ్మెల్యే నానాజీని కాలనీవాసులు ఘనంగా సత్కరించారు. కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కే. శ్రీరామరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తుమ్మల పద్మ, తాటికాయల వీరబాబు, అడబాల సత్యనారాయణ ,మనోజ్ కుమార్, వెంకటరత్నం, మురళీ మనోహర్, టీవీ రమణమూర్తి, సురేష్ బాబు, కృష్ణ చౌదరి, సిహెచ్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఒక ప్రజాస్వామ్య పార్టీ

తెలంగాణ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నికపై నెలకొన్న ఉత్కంఠ నేపథ్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ ఒక ప్రజాస్వామ్యయుతమైన పార్టీ అని, అయితే అధ్యక్షుడి ఎంపికపై అధిష్ఠానం నిర్ణయమే అంతిమమని ఆయన స్పష్టం చేశారు. సోమవారం హైదరాబాద్, నాంపల్లిలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం పార్టీలో ఎవరైనా నామినేషన్ దాఖలు చేయవచ్చని, కానీ చివరకు పార్టీ అధిష్ఠానం ఎవరి పేరును ఖరారు చేస్తే వారే బాధ్యతలు స్వీకరిస్తారని బండి సంజయ్ తెలిపారు. "బీజేపీలో ఎవరో చెబితే అధ్యక్షులను నియమించరు. అధిష్ఠానం అధికారికంగా ప్రకటించేంత వరకు వేచి చూడాలి. పార్టీ కార్యకర్తలంతా అధిష్ఠానం నిర్ణయానికి కట్టుబడి ఉంటారు" అని ఆయన అన్నారు.పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించి, వ్యతిరేకంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ కచ్చితంగా అధికారంలోకి వస్తుందని బండి సంజయ్ ధీమా వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి వస్తే బీసీలకు చెందిన వ్యక్తినే ముఖ్యమంత్రిని చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ విషయంలో బీఆర్ఎస్ పార్టీని ఆయన తీవ్రంగా విమర్శించారు."గతంలో దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తామని హామీ ఇచ్చి బీఆర్ఎస్ మాట తప్పింది. ప్రజలను మోసం చేసింది. మరి ఇప్పుడు బీసీలకు ముఖ్యమంత్రి పదవి లేదా పార్టీ అధ్యక్ష పదవి ఇస్తామని ప్రకటించే దమ్ము ఆ పార్టీకి ఉందా?" అని ఆయన సవాల్ విసిరారు.

# జనం మెచ్చిన యువనాయకుడు సందీప్....






**- తాటికాయల "**
**- ఘనంగా పంతం సందీప్ జన్మదిన వేడుకలు..**
**- జిజిహెచ్ లో సుమారు వెయ్యి మందికి అన్నదానం...**

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో( రామరాజు) జూన్ 30 :-కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ తనయుడు పంతం సందీప్( బబ్లు) పుట్టినరోజు సందర్భంగా సోమవారం జనసేన పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ తాటికాయల వీరబాబు ఆధ్వర్యంలో కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి ఆవరణంలో( జి జి హెచ్) ఆసుపత్రికి వచ్చిన సుమారు వెయ్యి మంది రోగులకు, కార్మికులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జన సైనికుడు తాటికాయల వీరబాబు మాట్లాడుతూ తండ్రికి తగ్గ తనయుడిగా నిరంతరం నియోజకవర్గంలో ప్రజా సమస్యలపై స్పందిస్తూ వాటికి పరిష్కార మార్గాలను చూపిస్తూ జనం మెచ్చిన యువ నాయకుడిగా ప్రజల్లో గుర్తింపు తెచ్చుకుంటున్నారని,పంతం సందీప్ అన్న ఆయురారోగ్యాలతో ఉండి జనసేన ,కూటమి నాయకులను, ముందుకు నడిపించాలని ఆకాంక్షిస్తూ దేవుని ప్రార్థిస్తున్నాను అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సిరంగి శ్రీనివాసరావు, తోటకూర సతీష్, గోపు వెంకటరమణ, గేదెల చిన్నారావు, సురేష్ నాయుడు,రామిశెట్టి సునీల్, తురగా సంతోష్ టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరసనకారుల కాళ్లు విరగ్గొడితే రివార్డు..

ఒడిశాలో ఓ సీనియర్ పోలీసు అధికారి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ముఖ్యమంత్రి నివాసం వద్ద నిరసన తెలుపుతున్న ఆందోళనకారుల 'కాళ్లు విరగ్గొట్టండి' అంటూ ఆయన తన సిబ్బందికి ఆదేశాలు జారీ చేస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనపై విమర్శలు వెల్లువెత్తడంతో సదరు అధికారి స్పందించారు. తన మాటలను వక్రీకరించారని ఆరోపించారు.అసలేం జరిగిందిప్రసిద్ధ పూరీ జగన్నాథ రథయాత్ర సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో ముగ్గురు భక్తులు మరణించిన ఘటనకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తోంది. రద్దీని నియంత్రించడంలో బీజేపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఈ దుర్ఘటన జరిగిందని ఆరోపిస్తూ కాంగ్రెస్ కార్యకర్తలు ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ నివాసం సమీపంలో సోమవారం నిరసనకు దిగారు. ఈ క్రమంలో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఓ పోలీసు అధికారి, ఆందోళనకారులను అడ్డుకోవాలని తన సిబ్బందికి సూచిస్తూ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి.అధికారి ఏమన్నారు?వైరల్ అయిన వీడియోలో భువనేశ్వర్ అదనపు పోలీసు కమిషనర్ (ఏసీపీ) నరసింహ భోల్ తన సిబ్బందితో మాట్లాడుతూ.. "ఎవరైనా ఇక్కడికి వస్తే కాళ్లు విరగ్గొట్టండి. వాళ్లను పట్టుకోవద్దు, కేవలం కాళ్లు విరగ్గొట్టండి చాలు. వారిని పట్టుకోవడానికి మేం కొంచెం దూరంలో ఉన్నాం. ఎవరైతే కాలు విరగ్గొడతారో, నా దగ్గరికి వచ్చి బహుమతి తీసుకోండి" అని చెప్పడం స్పష్టంగా వినిపించింది. బారికేడ్ల వద్ద ఉన్న పోలీసులకు ఆయన ఈ రకమైన ఆదేశాలు ఇవ్వడం తీవ్ర విమర్శలకు దారితీసింది.

# 2025-26 విద్యా సంవత్సరానికి ఇంజినీరింగ్ ఫీజులు యథాతథం

తెలంగాణలో ఇంజినీరింగ్ విద్యను అభ్యసించాలనుకుంటున్న విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్తను అందించింది. 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంజినీరింగ్ ఫీజులను పెంచకూడదని నిర్ణయించింది. ప్రస్తుతం అమల్లో ఉన్న పాత ఫీజులనే ఈ ఏడాది కూడా కొనసాగించాలని సోమవారం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ తాజా నిర్ణయంతో వేలాది మంది విద్యార్థులకు భారీ ఊరట లభించినట్లయింది.ఈ ఉత్తర్వులు బీటెక్, బీఈ, ఎంటెక్, ఎంఈ, బి-ఒకేషనల్ వంటి అన్ని రకాల ఇంజినీరింగ్ కోర్సులకు వర్తిస్తాయని ప్రభుత్వం స్పష్టంగా పేర్కొంది. ఇటీవల ఇంజినీరింగ్ కాలేజీలలో ఫీజులు భారీగా పెరిగే అవకాశం ఉందన్న వార్తల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఫీజుల ఖరారుకు ముందు సమగ్రంగా అధ్యయనం చేయాలని, ఇతర రాష్ట్రాల్లోని విధానాలను కూడా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు నియమించిన కమిటీ నివేదిక రావడానికి మరింత సమయం పట్టే అవకాశం ఉంది.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



రామన్నపేట జూన్ 30 (నిజం చెపుతాం) మండలంలోని నీర్నెముల గ్రామానికి చెందిన గల్లీ బాయ్స్ యూత్ సభ్యులు నిరుపేద మృతుని కుటుంబానికి ఆర్థిక సహకారం అందించి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. మండలంలోని నీర్నెముల గ్రామంలో ఆటో డ్రైవర్ గా పనిచేసిన నోముల రవి వర్మ (యాదయ్య) అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. సోమవారం గల్లీ బాయ్స్ యూత్ సభ్యులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి 8600/- రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో నోముల గణేష్, నోముల కళ్యాణ్, నోముల నవీన్, చిప్పలపల్లి మధు, నోముల సాయి, నోముల అరుణ్, నోముల బన్నీ, ముత్యాల గణేష్, చిప్పలపల్లి రాజు, నోముల నిఖిల్, ముత్యాల చరణ్, నోముల అజయ్, జోగు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎలాంటి జాప్యం లేకుండా అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి

**- ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ పనుల పేరిట లబ్ధిదారుల వద్ద డబ్బులు వసూలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.**

**- అర్హులైన వారికి ఇలాంటి ఇబ్బందులు లేకుండా ఇంటి నిర్మాణానికి పూర్తిస్థాయిలో సహకరించి సంబంధిత నిధులను వెంటనే విడుదల చేయాలి**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: జూన్ 30(నిజం చెపుతాం)భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం ఆధ్వర్యంలో సోమరవం రోజు ఇందిరమ్మ ఇండ్లులకు అర్హులైన పేద కుటుంబాలకు పంపిణీలో అవకతవకలు జరగడంపై తాసిల్దార్ కార్యాలయంలో ఇన్చార్జికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి,మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వం ఏర్పాటు కాగానే వెంటనే అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ చేస్తామని చెప్పి కూడా జాప్యం చేస్తూ..ఎవరి వార్డులో వాళ్లు ఇందిరమ్మ ఇండ్లు పంపిణీదారుల కమిటీలు అని ఏర్పాటు చేసుకోమని లబ్ధిదారుల నుండి డబ్బులు వసూలు చేస్తూ...లబ్ధిదారులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే ఇందిరమ్మ ఇండ్లులో కేంద్ర ప్రభుత్వం మెజార్టీ వాటా ఇస్తున్న విషయం ప్రజలకు తెలియచేస్తామని అన్నారు. అలాగే మాజీ రాష్ట్ర నాయకులు సూర్పి శ్రీనివాస్ గౌడ్,జిల్లా అధికార ప్రతినిధి నీలం రమేష్ మాట్లాడుతూ...ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుల వద్ద డబ్బులు వసూలు చేసిన కాంగ్రెస్ కార్యకర్తలను వెంటనే అరెస్టు చేసి తగిన చర్యలు తీసుకోవాలని అలాగే లేనియెడల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో అర్హుల కోసం పోరాటం చేస్తామని డిమాండ్ చేస్తున్నాము. ఈ



కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబెర్ కోళ్ల బిక్షపతి,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ జనగాం కవిత,నరసింహచారి,పట్నం కపిల్,మేడి కోటేష్, నల్లమాస వెంకటేష్, పట్టణ ప్రధాన కార్యదర్శులు రాళ్లబండి కృష్ణ చారి,ఉడుత భాస్కర్,పట్టణ ఉపాధ్యక్షులు కొల్లోజు సతీష్,యాట వెంకటేష్, పట్టణ కార్యదర్శులు ఇండ్ల సత్యవతి, కొలిచెలిమా మల్లికార్జున్, ఎదుగాని సంతోష్ ,పోతంశెట్టి భరత్,నర్సింగ్,కానుకుంట్ల రమేష్,ఉషా కిరణ్,వాస నర్సింగ్, రావుల సంతోష్,తుమ్మల నాగేష్,ఎరుపుల శివ లబ్ధిదారులక మా వార్డులో అన్యాయం జరిగిందని మాట్లాడారు, గీస కొండల్,గాయపాక పృధ్వి,కానుకుర్తి నవీన్, మంగు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండ డిసిసి అధ్యక్ష పదవి ఎస్సీ సామాజిక వర్గానికి కేటాయించాలి

**-ఎమ్మార్పీఎస్ రామన్నపేట మండల అధ్యక్షులు నోముల చిరంజీవి**



రామన్నపేట జూన్ 30 (నిజం చెపుతాం) ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొండేటి మల్లయ్య కు డిసిసి అధ్యక్ష పదవి ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నోముల చిరంజీవి అన్నారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కొండేటి మల్లయ్య గత 20 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేయడంతో పాటు గతంలో జడ్పిటిసిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారన్నారు. నకిరేకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని భుజస్కందాలపై మోస్తూ ఎన్నో సేవలు చేశారని గుర్తు చేశారు. గత ఎన్నికల్లో నకిరేకల్ నుండి కాంగ్రెస్ టికెట్ ఆశించినా కుదరలేదని దాంతో అధిష్టానం రానున్న రోజుల్లో సముచితమైన స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన నిర్ణయానికి ఆయన కట్టుబడి ఉన్నారని అన్నారు. మూడున్నర దశాబ్దాలుగా ఆయన కాంగ్రెస్ పార్టీ కోసం పని చేశారని ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన కొండేటి మల్లయ్యకు డిసిసి అధ్యక్ష బాధ్యతలు అప్పగిస్తే జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేస్తారని చిరంజీవి ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి..

వలిగొండ జూన్ 30 (నిజం చెపుతాం)ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో శాంతియుత దీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యమకారులఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి మాట్లాడుతూ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ దీక్ష శిబిరానికి మాజీ వైస్ ఎంపీపీ కుంభం వెంకట్ పాపిరెడ్డి, మాజీ ఎంపీటీసీ వంగాల అశోక్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు బత్తిని సహదేవ్ గౌడ్,బిజెపి రాష్ట్ర నాయకులు బందారపు లింగస్వామి,సిపిఐ కార్యదర్శి చలిగంజి వీరస్వామి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎల్లంకి మహేష్, బొడిగె సుదర్శన్, బీఆర్ఎస్ నాయకులు ఐటి పాముల ప్రభాకర్, పబ్బ స్వామి గౌడ్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు దుబ్బ దానయ్య, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు పెరుమండ్ల యాదగిరి, మండల అధ్యక్షుడు కూచిమల్ల నాగేష్, రాపోలు పవన్ కుమార్, బీసీ సంఘం మండల అధ్యక్షుడు సాయిని యాదగిరి, వివిధ సంఘాల నాయకులు హాజరై సంఘీభావం తెలియజేశారు. సందర్భంగా వారు



మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చేంతవరకు తమ పూర్తి మద్దతు ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు కళ్లెం లక్ష్మారెడ్డి, చిలుగూరి సత్తిరెడ్డి, సీలోజు శ్రీరాములు, కదిరేని స్వామి, ఐటిపాముల పుష్ప, ఎక్కలదేవి శ్రీనివాస్, కన్నెకంటి శ్రీనివాసచారి, దండ మల్లికార్జున్, కొండూరు సత్తయ్య, ఎదురుగట్ల యాదగిరి, పెద్ద యాదగిరి, సందయ్య, లక్ష్మయ్య, కోమటి సోమయ్య, ఎండి యూసుబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రి గా అభివృద్ధి చేయాలి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరీ మల్లేశం**



ఆలేరు జూన్ 30 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ని 100 పడకల ఆసుపత్రి గా అభివృద్ధి చేయాలని కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నాడు ఆలేరు మండల సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం సిపిఎం సీనియర్ నాయకులు సూదగాని సత్యరాజయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరీ మల్లేశం మాట్లాడుతూ నియోజక వర్గ కేంద్రంలో ఉన్న ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రిని 30 పడకల ఆసుపత్రి గా ఉన్న ఆసుపత్రి ని 100 పడకల ఆసుపత్రి గా అభివృద్ధి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రి 30 పడకల ఆసుపత్రి ని దాని స్థాయి తగ్గించి 15 పడకల ఆసుపత్రి కి తగ్గించారని,ఆలేరు 30 పడకల ఆసుపత్రి ని 100 పడకల ఆసుపత్రి గా మార్చి ఆలేరు ప్రాంత ప్రజలకు,గైనిక్, హార్ట్,జనరల్,కన్ను,పంటి అన్ని రకాల వైద్య సేవలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆరోగ్యపరంగా ఏ చిన్న ఇబ్బంది తలెత్తిన హైదరాబాద్ కె పోవాల్సిన పరిస్థితి ఆలేరు ప్రజలకు ఏర్పడిందన్నారు. ఆలేరు ఆసుపత్రి స్థాయి నీ పెంచి ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ఆలేరు ప్రజల చిరకాల కోరిక ఆలేరును రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశం లో మండల కార్యదర్శి దూపటి వెంకటేష్,మండల కార్యదర్శి వర్గ సభ్యులు నల్ల మాస తులసయ్య,పిక్క గణేష్,అందే అంజయ్య,జాలపు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మదర్ డైరీ చైర్మన్ గా వంగపల్లి శ్రీనివాస్ ను ఏకగ్రీవంగా ఎన్నిక

**- మదర్ డైరీ మెరుగైన అభివృద్ధికై నిరంతరం కృషి చేస్తాను.**

**- మదర్ డైరీ చైర్మన్ వంగపల్లి శ్రీనివాస్**



మోటకొండూరు: జూన్ 30(నిజం చెపుతాం)మోటకొండూరు మండల కేంద్రంలో మదర్ డైరీ పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చైర్మన్ గా వంగపల్లి శ్రీనివాస్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన డైరెక్టర్లుగా బొట్ల పరుశరాములు,కట్కూరి విజయ,బుగ్గ శ్రీకాంత్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మదర్ డైరీ సభ్యులకు అందుబాటులో ఉండి ప్రభుత్వ సంబంధించిన అన్ని రకాల పథకాలకు కృషి చేస్తానని డైరెక్టర్లతో కలిసి మదర్ డైరీ అభివృద్ధికి మెరుగైన లాభాలని చేకూరుస్తానని నాపై నమ్మకంతో మీరు ఇచ్చిన ఈ చైర్మన్ పదవికి తగిన చేస్తానని మదర్ డైరీ సభ్యులకు డైరెక్టర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# కరెంట్ వోల్టేజ్ సమస్యను పరిష్కరించిన దైద రవీందర్



నకిరేకల్ జూన్ 30 ( నిజం చెపుతాం)నకిరేకల్ మున్సిపాలిటీ పరిధి వడ్డెర బస్తీ లో విద్యుత్ లో ఓల్టేజ్ సమస్యతో సతమతమవుతున్న విద్యుత్ లో ఓల్టేజ్ సమస్యను గత కొన్ని నెలల నెలలుగా విద్యుత్ అధికారులు ఎస్ ఈ ఏ డి ఈ ఏ ఈ , లైన్ మెన్ ల దృష్టికి తీసుకెళ్లి ఈరోజు విద్యుత్ లైన్ ను ఏర్పాటుచేసి వారి సమస్యను తీర్చిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ మరియు పందిరి సతీష్, రూపని బిక్షం,చెనగొ ని రాజశేఖర్, వంటెపాక యాదగిరి,మల్లేశ్, వరికుప్పల కృష్ణ,నర్సింగ్ మహేష్,వంటెపాక నక్షత్,ఉపేందర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# జులై 7న జరిగే ఎమ్మార్పీఎస్ జెండా పండుగ కార్యక్రమం చేయండి

**- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఇంజమూరు మల్లయ్య మాదిగ పిలుపు**



పాలక వీడు జూన్ 30 నిజం చెపుతా0 న్యాస్మహా జననేత మందకృష్ణ మాదిగ గారి ఆదేశానుసారం జులై 7న జరిగే జెండా పండుగ కార్యక్రమంలో భాగంగా పాలకవీడు మండలం రావిపాడు గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఏర్పాటు సమావేశం కొత్తపల్లి దానయ్య గారి అధ్యక్షతన జరగగా ఎమ్మార్పీఎస్ సీనియర్ రాష్ట్ర కమిటీ సభ్యులు పాలకీడు మండల ఇన్చార్జి ఇంజమూరి మల్లయ్య మాదిగ మరియు ఇంజమూరి ఉన్నయ మాదిగ ఎమ్మార్పీఎస్ నేరేడుచర్ల మండల ఉపాధ్యక్షులు హాజరై ఎన్నికల నిర్వహించడం జరిగినది అధ్యక్షులుగా మామిడి సుందర్రావు మాదిగ ఉపాధ్యక్షులుగా పుట్టల మోష మాదిగ ప్రధాన కార్యదర్శిగా గెల్లిపోగు వినోద్ మాదిగ కార్యదర్శిగా కొత్తపల్లి పెద్దరాజు మాదిగ అధికార ప్రతినిధిగా కొత్తపల్లి దానం మాదిగ 9 మంది కార్యవర్గ సభ్యులు మండల కమిటీకి సిఫారసు చేయబడిన చిట్టిబాబు కిషోర్ మాదిగ మామిడి మనోహర్ మాదిగ కొత్తపల్లి చిన్న రాజు మాదిగలు ఎన్నిక కాబడినారు

# 100 రోజుల ప్రణాళికలో బాగంగా అవగాహన ర్యాలీ

నేరేడుచర్ల, జూన్ 30 (నిజం చెపుతాం న్యూస్): మున్సిపాలిటీలో100 రోజుల ప్రణాళికలో భాగంగా 29వ రోజు సోమవారం పట్టణంలోని 4వ వార్డుల్లో అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా తడి, పొడి చెత్త వేరు చేయు విధానం, ఎరువుల తాయరీ, డెంగ్యూ, మలేరియా వ్యాధులు వ్యాపించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. నిరుపేద మహిలలను గుర్తించి సంఘాలను ఏర్పాటు చేయడానికి సర్వే నిర్వహించారు. అనంతరం ఆయా వార్డులో మురుగు కాల్వను శుభ్రం చేయడంతో పాటు రహదారికి ఇరువైపుల ఉన్న పచ్చి మొక్కలను తొలగించారు. డ్రైనేజీల్లో దోమలు వ్యాపించకుండా మందును పిచుకారి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, వార్డ్ ఆఫీసర్లు సిబ్బంది, పాల్గొన్నారు.



# జాతీయ క్రీడల విజేతలకు ఏపీ ప్రభుత్వం భారీ నగదు ప్రోత్సాహకాలు

రాష్ట్ర కీర్తి ప్రతిష్టలను జాతీయ స్థాయిలో ఇనుమడింపజేసిన క్రీడాకారులను ప్రోత్సహించే దిశగా ఏపీలోని కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇటీవల ఉత్తరాఖండ్‌లో నిర్వహించిన 38వ జాతీయ క్రీడా పోటీల్లో సత్తా చాటి పతకాలు సాధించిన రాష్ట్ర క్రీడాకారులకు నగదు ప్రోత్సాహకాలను ప్రకటించింది. ఈ మేరకు మొత్తం రూ.91.75 లక్షల నిధులను విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జాతీయ క్రీడల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన 15 మంది ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులకు ఈ నగదు బహుమతి అందనుంది. రాష్ట్ర ప్రభుత్వం, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) సంయుక్తంగా ఈ నిధులను మంజూరు చేశాయి. క్రీడాకారులలో స్ఫూర్తిని నింపడంతో పాటు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించేందుకు వారిని ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి.

# మృతదేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే గాదరి

తుంగతుర్తి, జూన్ 30 నిజం చెపుతాం తుంగతుర్తి మండల బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి, వెంపటి గ్రామ మాజీ సర్పంచ్ తునికి సాయిలు గౌడ్ సతీమణి లక్ష్మమ్మ ఆదివారం సాయంత్రం మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ సోమవారం సాయిలు స్వగృహంలో మృతదేహాన్ని స్థానిక నాయకులతో కలిసి సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో తుంగతుర్తి మాజీ ఎంపీపీ గుండగాని కవితా రాములు గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్, మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, బిఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ కల్లట్లపల్లి శోభన్, నాయకులు మల్యాల రాములు, దుర్గయ్య, కొండగడుపుల నాగయ్య, తునికి



లక్ష్మమ్మ, జెక్కి సతీష్, రచ్చ నవీన్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# రోల్ మోడల్స్ తో బాలికల విద్యార్థుల పరస్పర చర్య

కోదాడ, జూన్ 30 ( నిజం చెపుతాం )ఇంట్రాక్షన్ ఆఫ్ గర్ల్స్ స్టూడెంట్స్ విత్ రోల్ మోడల్ ( ఆదర్శప్రాయ మహిళలు) అనే అంశంపై మా పాఠశాలలో సదస్సు ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం గౌరవనీయ ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి బి. సుశీల బాయ్ ఆధ్వర్యంలో విద్యార్థులలో చైతన్యం కలిగించేలా జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, మదర్ తెరిసా , శ్రీమతి ఇందిరా గాంధీ, మలాలా యూసఫ్ జై, పీ.వి. సింధు, సానియా మిర్జా వంటి గొప్ప మహిళా ఆదర్శప్రాయుల జీవితం, వారి సాధనలు, త్యాగం, పట్టుదల, సేవా స్ఫూర్తి గురించి విశ్లేషిస్తూ విద్యార్థులకు ప్రేరణనిచ్చారు. ఈ సదస్సు ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, సమాజం పట్ల బాధ్యతాయుత దృక్పథం పెంపొందించడానికి దోహద పడతాయని వారు తెలియజేశారు . విద్యార్థులు తమ జీవితంలో లక్ష్యాలను నిర్దేశించుకుని సాధన పట్ల మక్కువ కలిగి ఉండాలి అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉ




పాధ్యాయ బృందం అందరూ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. విద్యార్థుల ఉత్సాహం పలువురిని ఆకట్టుకుంది. ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయ బృందానికి, పాల్గొన్న విద్యార్థులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు .

# ఆనంద్ పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంగం సర్వసభ్య సమావేశం

చిలుకూరు, జూన్ 30 ( నిజం చెపుతాం ) సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గంలోని చిలుకూరు గ్రామంలో ఈరోజు ఆనంద్ పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అధ్యక్షులు సురగాని యాదగిరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిలుకూరు పశువైద్యశాల డాక్టర్ వీరారెడ్డి పాల్గొన్నారు. డాక్టరు మాట్లాడుతూ, మన ప్రాంతంలో పాల దిగుబడి తగ్గుతుందని , రైతులు పాడి పరిశ్రమ వైపు ఎక్కువ మొగ్గు చూపడం లేదని అన్నారు. రైతులు ఎక్కువ శాతం దానా వైపే మొగ్గు చూపుతున్నారని ,దాన కాకుండా పశుగ్రాసం గడ్డి ఎక్కువగా గేదెలకు తినిపించాలని సూచించారు. రైతులు పాడి పరిశ్రమ వైపు మొగ్గు చూపాలని దానికి సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. అదే విధంగా నూతనంగా ఎన్నిక కాబడిన అధ్యక్షులు, డైరెక్టర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ జనార్ధన్, మాజీ సర్పంచ్ కొడారు బాబు, వెంకటయ్య, ఎడవల్లి పుల్లారావు,




రాంబాబు ,దొడ్డ నాగేశ్వరరావు, బండి కాశయ్య ,నూతన అధ్యక్షుడు ముక్క వీరబాబు, డైరెక్టర్లు రోశయ్య, వెంకయ్య , వెంకటేశ్వర్లు, బండి శ్రీనివాస్ గౌడ్ ,రాము ,దొడ్డ రాంబాబు, లక్ష్మయ్య, భారతమ్మ ,ఆపరేటర్లు రాంబాబు, జిలాని , తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి







**- జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్.**

జగిత్యాల, జూన్ 30 (నిజం చెపుతాం). ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి పిర్యాదులు, వినతులను జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్. మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 37 పిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి ఎస్ లత, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, కోరుట్ల ఆర్డీఓ జివాకర్ రెడ్డి, మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్ వివిధ జిల్లా అధికారులు, తహసీల్దర్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రీడింగ్ హాల్ వినియోగించుకోవాలి...

**- కళాశాల ఇంచార్జీ ప్రిన్సిపాల్ వెంకటరమణ.**

నేరేడుచర్ల, జూన్ 30 (నిజం చెపుతాం న్యూస్): ఇంటర్ బోర్డు ఆదేశాల మేరకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఠాగూర్ ఆడిటోరియ రీడింగ్ రూమ్ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ పి. వెంకటరమణ అన్నారు. సోమవారం కళాశాలలో రీడింగ్ రూంను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థినీ, విద్యార్థులు అకాడమిక్ విద్యతో పాటు పోటీ పరీక్షలకు సంసిద్ధులయ్యేందుకు ఎంతో ఉపయోపడతుందున్నారు. కాంపిటేటివ్ ఎగ్జామ్లో రాణించాలంటే తప్పనిసరిగా పత్రికలు, మ్యాగజైన్సు, జనరల్ నాలెడ్జ్ సబంధించిన పుస్తకాలు చదవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రైవేటు కళాశాలలో కేవలం మాస పద్ధతిలోనే విద్య కాకుండా ప్రభుత్వం కళాశాలలో విద్యతో పాటు పోటీ పరీక్షల్లో రాణించే విధంగా నూతన పద్ధతులను అవలంబిస్తున్నట్లు తెలిపారు. ప్రతి రోజు విద్యార్థులు



రీడింగ్ రూం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్మంలో లైబ్రరీ జానకిరాంరెడ్డి, అధ్యాపకులు మద్దిమడుగు సైదులు, ప్రణతి, నరసింహారావు, శ్రీనివాసులు, వెన్నెల, నరేందర్, సునీత, వెంకన్న, అంజయ్య, నరస్సింహచారి, ప్రసాదు, వీరునాయక్, గణేష్, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డే - బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు: జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్, ఐపీఎస్

**- బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం.**

**- అనేక రకాల సమస్యలతో పోలీసులను ఆశ్రయించే బాధితులకు సత్వర న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవడమే గ్రీవెన్స్ డే ముఖ్య లక్ష్యమని జిల్లా గారు ఎస్పీ అన్నారు.**

జగిత్యాల, జూన్ 30 (నిజం చెపుతాం). ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా ఈరోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 11 మంది అర్జీదారులతో ఎస్పీ గారు స్వయంగా కలసి వారి సమస్యలను తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, ఫిర్యాదుల పూర్తి వివరాలు సమర్పించాలని




అధికారులను ఆదేశించారు. గ్రీవెన్స్ డే లో వచ్చే ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడంతో పాటు పెండింగులో లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు

# ఎమ్మార్పీఎస్ దాచారం గ్రామ కమిటీ ఎన్నిక...

**- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు అరుణ్ ఆధ్వర్యంలో**

నేరేడుచర్ల, జూన్ 30(నిజం చెపుతాం న్యూస్) : నేరేడుచర్ల మండలం దాచారం గ్రామం ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని సోమవారం ఆశాఖ మండల అధ్యక్షుడు యడవల్లి అరుణ్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. అధ్యక్షుడిగా నకిరేకంటి రామకృష్ణ అధికార ప్రతినిది పేర్ల గోవర్ధన్, ఉపాధ్యక్షుడు కోట లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి పేర్ల నాగరాజు, ఉపాధ్యక్షులు పేర్ల సతీష్, కార్యదర్శులు నాగెల్లి వెంకటేష్, నకిరేకంటి రాంబాబు, సంయుక్త కార్యదర్శి నకిరేకంటి రవి, ప్రచార కార్యదర్శులు పేర్ల సంపంత్, అధిముల రాజు, కోట సుధాకర్, సన్నీ, హుస్సేన్, కిరణ్, సాయి, జస్వంత్, కార్తీక్ తదితరులను ఎన్నుకొని నియామక ప్రతం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో



పార్టీ దిమ్మెలను నిర్మించాలని, పాత దిమ్మెలకు రంగులువేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంమ్మార్పీఎస్ మండల కమిటీ నాయకులు పాల్వాయి ఉదయ్ కుమార్, మండల సంయుక్త కార్యదర్శి పల్లె సల్మాన్ రాజ్, మాదిగ మండల కార్యదర్శి ఆదిమల్ల బాబురావు, పల్లె సతీష్ ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బోడుప్పల్ రా చెరువు నాలా ను రక్షించండి కమిషనర్‌కి వినతిపత్రం



**- రా చెరువు నాలా కబ్జా నుంచి రక్షించండి,సిపిఐ పార్టీ మండల కార్యదర్శి రచ్చ కిషన్**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జూన్ 30 ( నిజం చెపుతాం )బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రా చెరువు నాలాను కబ్జా నుంచి రక్షించాలని సిపిఐ పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో బోడుప్పల్ మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగినది. రచ్చ కిషన్ మాట్లాడుతూ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రా చెరువు కింద 33 అడుగుల నాలా ఉంది. ఇటీవల కాలంలో 12 అడుగులతో వాటర్ స్టాము (నాలా) పనులు చేపట్టారు. మరో 12 అడుగులతో రోడ్డు వేశారు. పక్కనే అంబేద్కర్ కాలనీ ఆనుకొని ఉన్నది. ఈ కాలనీకి ఆనుకనే ఉన్న నాలా కి ఓ వ్యక్తి 50 గజాలను స్థలం ఆక్రమించుకొని ఇటీవల ఇందిరమ్మ స్కీం కింద నిధుల మంజూరు చేయించుకొని పాత ఇంటిని కూల్చివేసి, నాలా స్థలం పాత ఇంటి స్థలములు కలుపుకొని నిర్మాణం చేపట్టాడు నాలా స్థలంలో పిల్లర్లు వేసి ఆక్రమించుకొని నిర్మాణం చేస్తున్నాడు కావున ఇట్టి నిర్మాణం పై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా కమిషనర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సిపిఐ పార్టీ మేడిపల్లి మండల సహాయ కార్యదర్శి సిహెచ్ మాధవి బి కే ఎం యు మండల కార్యదర్శి కే మహాలక్ష్మి మేడిపల్లి మండలం కౌన్సిల్ సభ్యులు ఇస్తారి, సోమరాజు, నర్సమ్మ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పదు..



**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జూన్ 30 ( నిజం చెబుతాం )ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పదు అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. కుషాయిగూడ పాఠశాల అభివృద్ధిలో ప్రధాన



పాత్ర పోషించిన బాపు రెడ్డి కి నాగారం పరిధిలోని శివ సాయి గార్డెన్ లో ఘన సన్మానం చేశారు. కాప్రా మండలానికి చెందిన ఎం ఈ ఓ కుషాయిగూడ ప్రాథమిక పాఠశాల ప్రిన్సిపాల్ జి.బాపు రెడ్డి రిటైర్ అయిన సందర్భంగా హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో శాంతియుత దీక్ష

**- సంఘీభావం తెలిపిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,**





మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్జూన్ 30 (నిజం చెబుతాం)తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశానుసారం రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి తాదూరి గగన్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మొన్నటి ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన ఉద్యమకారుల అంశం, ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ఇందుకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టమైన ప్రకటన చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా శాంతియుత దీక్షలకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం శ్రీకారం చుట్టడం జరిగింది, ఇందులో భాగంగా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఉప్పల్ నియోజకవర్గం, మేడ్చల్ జిల్లా పరిధిలోని ఉద్యమకారుల ఐక్యతే బలంగా ఈసీఐఎల్ చౌరస్తాలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహప్రాంగణం వద్ద ప్రభుత్వానికి విన్నప ధోరణితో శాంతియుత దీక్షకు శ్రీకారం చుట్టగా ఇట్టి దీక్షకు మద్దతుగా ఉప్పల్ నియోజకవర్గ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి హాజరై దీక్షలో పాల్గొన్నారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు 250 గజాలు ఇంటి స్థలం 25 వేల పెన్షన్, ప్రతి ఉద్యమకారునికి గుర్తింపు కార్డు, ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలలో 20% కోట, అలాగే ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు నేటి కార్యక్రమంలోబి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి నాటి జెఎసి ఉప్పల్ నియోజకవర్గం చైర్మన్ డి.ఎస్.ఎస్ నేషనల్ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు లక్ష్మీనారాయణ,రహీం, మహేష్ గౌడ్, మనెమ్మ, కుమారస్వామి, సప్పిడి శ్రీనివాస్, కనకయ్యలి బిజెపి నాయకులు సీతారాంరెడ్డి మంజుల మద్దతు తెలుపుతూ దీక్షలో కూర్చున్న తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు దయానంద్, జానకి రెడ్డి, అనంతలక్ష్మి, జగన్ యాదవ్, జంగా సుదర్శన్, దొమ్మటి కిరణ్ కుమార్, భాను ప్రకాష్, శివకుమార్ నేత, రాంచందర్, రాజేందర్, ప్రభాకర్, ప్రసాద్, గణేష్, సందీప్ మహేశ్వరి, విజయ, ఉష, యాదలక్ష్మి యాదమ్మ మల్లమ్మలి తదితరులు పాల్గొన్నారు,

# పీసీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగులు పంపిణీ

జన్నారం , జూన్ 30 , (నిజం చెపుతాం న్యూస్) మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని గాంధీనగర్ ప్రైమరీ పాఠశాల విద్యార్థులకు పీ సీ ఆర్ ( పూర్ణచందర్ రావు)ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముడుగు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ 30 మంది విద్యార్థులకు ఫౌండేషన్ ద్వారా బ్యాగులు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు రాగుల శంకర్, ప్రశాంత్ , మూల భాస్కర్ గౌడ్ , షార్పొద్దీన్ , దుర్గం తిరుపతి , పాఠశాల ప్రధానోపాధ్యాయులు నగురు సతీష్ , ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.





# అనారోగ్యంతో మృతి చెందిన మహేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన స్నేహితులు

జన్నారం , జూన్ 30 , (నిజం చెపుతాం న్యూస్) మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని తపాల్ పూర్ గ్రామంలో ఇటీవలే కొత్తపల్లి మహేష్ గుండెపోటుతో మరణించారు.మహేష్ కి భార్య , కూతురు ఉన్నారు. నిరుపేద కుటుంబం అయినందున విషయం తెలుసుకున్న అతనితో చదువుకున్న చిన్ననాటి స్నేహితులు (2008) బ్యాచ్ అందరూ కలిసి మహేష్ పాప పేరు మీద 30,000 రూపాయలు ఫిక్స్ డిపాజిట్ చేయడం జరిగిందని తెలిపారు.వాళ్ళ కుటుంబ ఖర్చులకి 2500 రూపాయలను కుటుంబ ఖర్చులకు ఇవ్వడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో స్నేహితులు ఏనుగుల రాజేందర్,ఎదుల రాజేష్,కొడరి రాజశేఖర్,మ్యాకల లక్ష్మణ్,ఒడ్డిటీ నరేష్ పాల్గొన్నారు



# చర్లపల్లి రైల్వే టెర్మినల్ కు ప్రత్యేక వసతులు రోడ్లు వీధి దీపాలు...



**- ప్రణాళికను సిద్ధం చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జూన్ 30 (నిజం చెపుతాం)చెర్లపల్లి రైల్వే స్టేషన్ కు వివిధ ప్రాంతాలనుండి రోడ్ విస్తరణ లైటింగ్ పనులు రైల్వే స్టేషన్ నుండి హెచ్ హెచ్ సి ఎల్ జంక్షన్ వరకుచెర్లపల్లి రైల్వే స్టేషన్ నుండి రాంపల్లీ మీదుగా ఘట్కేసర్ వరకు

చెర్లపల్లి రైల్వే స్టేషన్ నుండి చంగిచెర్ల మీదుగా వరంగల్ హైవే వరకుచక్రిపురం నుండి గణేష్ కమాన్ వరకు చెర్లపల్లి జైలు, ఐడీఏ ఫేజ్ 1 %డ% 2 మీదుగా చెర్లపల్లి రైల్వే స్టేషన్ నుండి మల్లాపురం, నోమా జంక్షన్ వరకుఈ అన్ని పనుల అంచనా వ్యయం రూ.120 కోట్లు, వీటిని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో పరిశీలిస్తోంది. రైలు సేవలు ఇప్పటికే ప్రారంభమైనందున, వీటిని త్వరితగతిన అమలు చేయడానికి అన్ని ప్రయత్నాలు చేస్తాము. దీనితో పాటు, చెర్లపల్లి ఇండస్ట్రియల్ ఎస్టేట్ పరిసర కాలనీలకు తాగునీరు, అండర్గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ అందించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాను. అలాగే టార్మినల్ చుట్టూ వున్న పరిశ్రమలకు ఆయిల్ కంపెనీలకు నిత్యం పెద్ద సంఖ్యలో లారీలు, ఇతర వాహనాలు వస్తుంటాయి. వీటికి పార్కింగ్ ప్రధాన సమస్యగా మారింది. ముఖ్యంగా ఆయిల్ కంపెనీల వాహనాలను వారు రోడ్స్ పైన కాకుండా ఒక ప్రత్యేక పార్కింగ్ ప్లేస్ ఏర్పాటు చేసుకునే విధంగా కృషి చేస్తాను అదనంగా, చెర్లపల్లి జైలు శాఖ, చెర్లపల్లి ఇండస్ట్రియల్ అసోసియేషన్, స్థానిక పారిశ్రామికవేత్తలతో కలిసి పబ్లిక్-ప్రైవేట్ పార్ట్నర్షిప్ (పీపీపీ) మోడల్లో జైలు ఖాళీ భూభాగాన్ని వినియోగించి కన్వెన్షన్ సెంటర్, వర్కింగ్ వుమెన్స్, మెన్స్ హాస్టల్స్, సబ్సిడైజ్డ్ ఇండస్ట్రియల్ కాంటీన్ ఏర్పాటు చేయడానికి కృషి చేస్తాను. దీనికోసం చెర్లపల్లి పరిశ్రమల నుండి సీస్సార్ నిధులు పొందేలా చూస్తాను.చివరగా, చెర్లపల్లి పరిసర ప్రాంతాల అభివృద్ధి ప్రజల సౌకర్యం కోసం అవసరమైన ప్రతీ చర్య తీసుకుంటానని హామీ ఇస్తున్నాను అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులను కట్టు బానిసలు చేసే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

**- టియుసిఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు కే రాజన్న.**
**- జూలై 9 జరుగు దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండిలి**



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూన్ 30 (నిజం చెపుతా . భారత దేశంలో నెలకొని ఉన్న పరిస్థితుల రీత్యా సమ్మెను వాయిదా వేసి జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని లక్ష్మణ చందా మండల్ వడ్డేల్ లోబీడీ ఫ్యాక్టరీ కార్మికులతో సోమవారం రోజున టి యు సి ఐ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి టి యు సి ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు కే రాజన్న మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కనీస వేతనాలు నెల 26,000 ఇవ్వాలని,కట్టు బానిసలుగా తయారు చేసేటటువంటి నాలుగు లేబర్ కోడ్స్ లు రద్దు చేయాలని, కనీస పెన్షన్ 9000 రూపాయలు అమలు చేయాలని బీడీ పరిశ్రమపై విధించిన 28 శాతం జీఎస్టీ తగ్గించాలని బీడీ పరిశ్రమను నిర్వీర్యం చేసే కోర్పా చట్టాన్ని రద్దు చేయాలని, రైతు రుణాలు మాఫీ చేసి కనీస పంటల మద్దతు ధర చట్టాన్ని అమలు చేయాలని, ఈ సమస్యల పరిష్కారం కై జులై 9న జరుగు దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయవలసిందిగా కార్మిక వర్గానికి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ గంగన్న. సాయన్న. భీమేష్. నారాయణ.శంకర్. రమేష్. రాజేశ్వర్. మురళి. చిన్నక్క. లక్ష్మి. రాజమణి. సుజాత. తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల శివ వీధి ఆల్ఫోర్స్ పాఠశాలలో ఘనంగా మెహందీ ఉత్సవాలు





జగిత్యాల, జూన్ 30 (నిజం చెపుతాం) ప్రకృతి ఒడిలో లభించేటువంటి మైదాకు అలంకరించడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని మరియు అందానికి శోభ తీసుకువస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి గారు స్థానిక శివ వీధిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో సంబరంగా నిర్వహించినటువంటి అల్ఫోర్స్ మెహిందీ ఉత్సవ్ ప్రారంభోత్సవానికి ఆత్మీయ అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆషాడ మాసంలో మైదాకుకు ప్రత్యేకత ఉన్నదని చాలామంది ఈ మాసంలో మైదాకు పెట్టుకోవడానికి ఆసక్తి చూపడమే కాకుండా మైదాకు ద్వారా కలిగే అటువంటి లాభాలను ఇతరులు తెలియపరచడంలో చాలా కీలకంగా వ్యవహరిస్తానని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని వారు చెప్పారు. ప్రకృతి ఒడిలో లభిస్తున్నటువంటి మైదాకు ద్వారా కేవలం అందం తీసుకురావడమే కాకుండా శారీరకంగా ఎదురవుతున్నటువంటి పలు సమస్యలకు ఔషధం అని పలు శాస్త్రాల ద్వారా తెలుస్తుంది అని చెప్పారు. ముఖ్యంగా పలు శుభకార్యాలకు అలంకరించినటువంటి మెహందీ సాధారణ రోజుల్లో సైతం వ్యక్తిగత శోభకు సైతం ఈ మైదాకును అలంకారంగా పెట్టుకుంటారని చెప్పారు. ఉత్సవాలలో భాగంగా విద్యార్థుల ప్రదర్శించినటువంటి పలు మెహేంది ఆధారిత నాటికలు ఆలోచింప చేయడమే కాకుండా ఆసక్తిని దింపాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు


# అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలి

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూన్ 30 (నిజం చెపుతాం)నిర్మల్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు కళాశాలలో తప్పకుండా భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ని కలిసి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది, జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని గౌరవిస్తూ అన్ని ప్రభుత్వ కార్యాలయంలో తప్పకుండా విధిగా చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంటోల్ల వెంకటస్వామి మాట్లాడుతూ రాష్ట్ర సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టారని రాజధాని నడిబొడ్డున 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారని అదేవిధంగా అన్ని ప్రభుత్వ




కార్యాలయాల్లో అంబేద్కర్ ఫోటోని తప్పక ఏర్పాటు చేయాలన్నారు జిల్లా ఉపాధ్యక్షులు ఈరోల పురుషోత్తం, తిమ్మాపూర్ ఏ వై ఎస్ అధ్యక్షులు చాకిటి లక్ష్మణ్ తదితరులు ఉన్నారు

# ఉరివేసుకొని రైతు ఆత్మహత్య



ఇచ్చోడ జూన్ 30,(నిజం చెపుతాం న్యూస్ టుడే) అదిలాబాద్ జిల్లా సిరికొండ మండలంలో ఓ రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల వివరాలు ప్రకారం.. నారాయణపూర్ కు చెందిన చాహటీ జ్యోతి రామ్ మూడు రోజుల క్రితం ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో గ్రామస్తులు, కుటుంబ సభ్యులు జ్యోతిరామ్ ఆచూకీ కోసం గాలిస్తుండగా చెట్టుకు వేసుకొని కనిపించాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# అదుపు తప్పిన కారు



ఇచ్చోడ జూన్ 30,(నిజం చెపుతాం న్యూస్ టుడే) ఇచ్చోడ మండల కేంద్రంలో సోమవారం రామ్ మందిర్ సమీపంలో పెను ప్రమాదం తప్పింది. రామ మందిరానికి రాంగ్ రూట్ వెళున్న కారు ఎదురుగా వస్తున్న ఆటోని తప్పించబోయి హైవే పక్కన గుంతలోకి కారు దూసుకెళ్లింది. దీంతో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదని, కారు డ్రైవర్ మాట్లాడుతూ కారు లో ఉన్న వ్యక్తులు ఎలాంటి గాయాలు కలేవని తెలిపారు.


# అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలి



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూన్ 30 (నిజం చెపుతాం)నిర్మల్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు కళాశాలలో తప్పకుండా భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ని కలిసి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది, జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని గౌరవిస్తూ అన్ని ప్రభుత్వ కార్యాలయంలో తప్పకుండా విధిగా చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంటోల్ల వెంకటస్వామి మాట్లాడుతూ రాష్ట్ర సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టారని రాజధాని నడిబొడ్డున 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారని అదేవిధంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అంబేద్కర్ ఫోటోని తప్పక ఏర్పాటు చేయాలన్నారు జిల్లా ఉపాధ్యక్షులు ఈరోల పురుషోత్తం, తిమ్మాపూర్ ఏ వై ఎస్ అధ్యక్షులు చాకిటి లక్ష్మణ్ తదితరులు ఉన్నారు

# ఆసుపత్రిలో సౌకర్యాల కల్పనకు కృషి



బోథ్ జూన్ 30,(నిజం చెపుతాం న్యూస్ టుడే) బోథ్ మండల కేంద్రంలో సామాజిక ఆస్పత్రిలో నెలకొన్న సమస్యలకు పరిష్కారం కోసం ప్రయత్నిస్తున్నామని సోమవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికారిక ప్రతినిధి పశువుల చంటి మాట్లాడుతూ తెలిపారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ ప్రతినిధుల బృందం ఆసుపత్రిని సందర్శించి పరిశీలించారు. వారం రోజుల్లో పూర్తిస్థాయి డాక్టర్లను నియమించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా , కలెక్టర్, వైద్య ,ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి, ఇంచార్జి మంత్రి ని కలిసి కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకోండి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూన్ 30 (నిజం చెపుతాం) ప్రజావాణిలో వచ్చిన ప్రతి ఫిర్యాదుపై తక్షణం స్పందించాలంటూ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో ఆమె స్వయంగా పాల్గొని ప్రజలనుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి వెంటనే పరిష్కార మార్గాలు చేపట్టాలని ఆదేశించారు. వానాకాలం నేపథ్యంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో శానిటేషన్ పనుల్లో నిర్లక్ష్యం జరుగకూడదని స్పష్టం చేశారు. వనమహోత్సవాన్ని విజయవంతం చేయాలంటే అన్ని శాఖలు లక్ష్యంగా నిర్దేశించిన మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు విషయంలో అర్హులైన లబ్ధిదారులకు ఇండ్లు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల సమస్యలు సకాలంలో పరిష్కరించేందుకు అన్ని శాఖలూ పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆమె పేర్కొన్నారు. అనంతరం జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ (డీట్) గోడ ప్రతిని కలెక్టర్ ఆవిష్కరించారు. డీట్ యాప్ ద్వారా యువత ఉపాధి అవకాశాల సమాచారం పొందవచ్చని, విద్యార్హతలు, నైపుణ్యాలు నమోదు చేసుకుంటే, కంపెనీల నుంచి అవకాశాలు పొందగలుగుతారని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీవో రత్న కళ్యాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి

**- వున్నం బ్రహ్మయ్య**



పాలేరు, జూన్ 30 ( నిజం చెపుతాం న్యూస్ )నేలకొండపల్లి పట్టణంలోని మండల పరిషత్ ఉన్నత ప్రాథమిక పాఠశాల (ఎంపీపీస్) సింగారెడ్డి పాలెం నందు ఉపాధ్యాయుడిగా శ్రీ హరి శ్రీనివాస్ ఉద్యోగ పదవీ విరమణ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వున్నం బ్రహ్మయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వున్నం బ్రహ్మయ్యశ్రీ హరి శ్రీనివాస్ ని శాలువాతో ఘనంగా సత్కరించి, పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ, హరి శ్రీనివాస్ ఉపాధ్యాయులుగా అనేక మంది విద్యార్థులను తీర్చిదిద్దడం హర్షనీయమని పేర్కొన్నారు.

# పదవీ విరమణ పొందిన ముగ్గురు పోలీసు అధికారులను ఘనంగా సత్కరించిన జిల్లా ఎస్పీ

**- రోహిత్ రాజు ఐపిఎస్**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: జూన్ 30 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ శాఖలో ఎన్నో ఏళ్లుగా పనిచేస్తూ ఎనలేని సేవలందించి ఈ రోజు పదవీ విరమణ పొందిన ఒక ఎస్సై,ఒక ఏఎస్సై మరియు ఒక హెడ్ కానిస్టేబుల్ ను ఈ రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజా ఐపిఎస్ ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఘనంగా సత్కరించారు. 41 సంవత్సరాలు పోలీసు శాఖలో పనిచేసి ప్రస్తుతం ఏడుళ్ల బయ్యారం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన ఎస్సై మొహమ్మద్ షఫీని,36 సంవత్సరాలు తమ సేవలను అందించి భద్రాచలం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ పదవి విరమణ పొందిన ఏఎస్సై సత్యనారాయణ ని మరియు అశ్వాపురం పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తూ ఈ రోజు పదవి విరమణ పొందిన హెడ్ కానిస్టేబుల్ చిన్న వెంకటేశ్వర్లు ఈ రోజు పదవీ విరమణ పొందడం జరిగింది. పదవీ విరమణ పొందిన ఈ ముగ్గురు అధికారులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ శాలువాలతో మరియు పూలమాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. అనంతరం పోలీస్ శాఖలో వీరి అనుభవాలను జిల్లా ఎస్పీతో పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు తమ శేషజీవితాన్ని కుటుంబ సభ్యులతో కలసి ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. ఎంతో కాలంగా పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలందించిన అధికారుల అనుభవాలను నూతనంగా పోలీస్ శాఖలో భర్తీ అయిన అధికారులు సిబ్బంది స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. పోలీసు శాఖ నుండి పదవీ విరమణ పొందిన అధికారులు మరియు సిబ్బందికి ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. తమ దైనందిన కార్యక్రమాలలో వ్యాయామం,యోగా,ధ్యానం వంటి వాటిని అనుసరిస్తూ తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అనంతరం పదవీ విరమణ పొందిన ముగ్గురు అధికారులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పి సత్యనారాయణ, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు,ఏవో మంజ్యా నాయక్ మరియు జిల్లా పోలీస్ అధికారుల సంఘం సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# అరుదైన వ్యాధి గల బాలుడికి చేయూత

**- ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్**

పాలేరు, జూన్ 30 ( నిజం చెపుతాం న్యూస్ )30-06-2025 సోమవారం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ కి చెందిన బామర్ నాగకృష్ణ - ఉమా దంపతుల ఒక్కగానొక్క కుమారుడు అయిన సామ్యూల్ కింగ్(4) అరుదైన సమస్యతో జన్మించాడు. మూత్రం బయటికి వచ్చే రంధ్రం కాకుండా మధ్యలో ఉందని తల్లిదండ్రులు తెలిపారు. తరచూ బాలుడికి జ్వరం వస్తుండడం తో ఖమ్మం లోని ఒక ప్రైవేట్ ఆస్పత్రి లో వైద్యుడిని సంప్రదిస్తే విషయం బయటపడిందని తల్లిదండ్రులు తెలిపారు. కొన్ని రోజుల తర్వాత చికిత్స నిమిత్తం హైదరాబాద్ లోని నిలోఫర్ ఆస్పత్రికి తీసుకెళ్లగా అక్కడ వైద్యులు పరీక్షించి మిడ్ ఫినైల్ హైపోస్పాడియాస్ వ్యాధిగా గుర్తించారు. వెయ్యి మందిలో ఒకరికి ఈ సమస్య ఉంటుందని చిన్న వయసులోనే శాస్త్ర చికిత్స చేయించుకోవాలని వైద్యులు తెలిపారు. దీంతో నిరుపేద కుటుంబం కావడంతో వారి ఆర్థిక స్థోమత లేకపోయినా వైద్యం చేయించారు. వైద్యులు చేయించిన శాస్త్ర చికిత్స వికటించడం తో సమస్య మొదటికి వచ్చిందని తల్లిదండ్రులు వాపోయారు. మరల హైదరాబాద్ లోని ఒక ప్రముఖ ఆస్పత్రికి సంప్రదించగా ఆపరేషన్ చేసేందుకు 5 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని తల్లిదండ్రులు తెలిపారువిషయం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ దృష్టికి రాగ వెంటనే స్పందించి వారి స్వగృహానికి వెళ్ళి బాలుడిని మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి హైదరాబాద్ వెళ్ళుటకు తన వంతు సహాయంగా 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి, ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు కందేరబోయిన వెంకట్ రాములు, అయినాల ప్రవీణ్, మల్లెల శ్రీను, పల్లే లింగయ్య, యాకూబ్,వంశి, వెంకన్న, కళ్లెం శేష్ రెడ్డి, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# రేగా పై ఘాటు వ్యాఖ్యలు చేసిన ఫైర్ బ్రాండ్ రేణుకా చౌదరి





**- ఖమ్మం జిల్లాలో మీడియా సమావేశం నిర్వహించిన రేణుకా చౌదరి**
**- కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం ప్రజల సంక్షేమమే:**
**- రేణుకాచౌదరి త్వరలో పినపాకలో పర్యటన**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 30 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఖమ్మం జిల్లా క్యాంపు కార్యాలయంలో మాజీ కేంద్రమంత్రి, ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కరించడమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని తెలిపారు. "ప్రజలే మాకు ముఖ్యులు. వారి సమస్యలే మా ధ్యేయం" అని పేర్కొన్నారుఈ సందర్భంగా పినపాక నియోజకవర్గంలో గురజాల గోపి చేస్తున్న సేవా కార్యక్రమాలను రేణుకా ప్రత్యేకంగా ప్రశంసించారు. "ఆయన నిస్వార్థంగా చేస్తున్న సహాయ కార్యక్రమాలు అభినందనీయం. త్వరలోనే ఆయన ఆధ్వర్యంలో పినపాక నియోజకవర్గాన్ని సందర్శించనున్నాను" అని ప్రకటించారు. ఇక రాజకీయ విమర్శలపై మాట్లాడిన ఆమె, కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన రేగా కాంతారావు ఇప్పుడు కోట్లకు పడగలెత్తుతున్నారంటూ విమర్శలు గుప్పించారు. అలాగే, కాంగ్రెస్ పార్టీ అధినేతగా ప్రజలు ఎన్నుకున్న రేవంత్ రెడ్డిపై వ్యాఖ్యలు చేస్తున్న వారిని ఉద్దేశించి, "మీకు ఆయనకు పిండాలు పెట్టే అర్హత లేదు. మీ ఇంట్లో ఎవరికి కావాలంటే వారికి పెట్టుకోండి" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు"పిచ్చి వేషాలు ఎక్కువ చేస్తే ఎలా కర్తరించాలో మాకు బాగా తెలుసు" అని హెచ్చరికలతో పాటు, తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ బలంగా పని చేస్తోంది" అని రేణుకా పేర్కొన్నారు. టీఆర్ఎస్ పార్టీ నీ లక్ష్యంగా చేసుకుని. "పిండాలు పెట్టుకోవాలంటే టీఆర్ఎస్ కు పెట్టండి అని హితవు పలికారు. అంతేగాక, మణుగూరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కష్టపడి నిర్మించిన పార్టీ కార్యాలయాన్ని త్వరలోనే తిరిగి స్వాధీనం చేసుకుంటామని ఈ సందర్భంగా తెలియజేశారు .

# అక్రమంగా దారి మూసివేసిన సమస్యను ఇకనైనా పరిష్కరించండి

**- జాతీయ హ్యూమన్ రైట్స్ మండల అధ్యక్షుడు మల్లారపు ఉపేందర్**



ముదిగొండ, జూన్ 30 ( నిజం చెపుతాం న్యూస్) జిల్లా కలెక్టర్ కి గ్రీవెన్స్ లో ఫిర్యాదులో చేసిన మండల యూత్ లీడర్, జాతీయ హ్యూమన్ రైట్స్ మండల అధ్యక్షులు మల్లారపు ఉపేందర్. మండల కేంద్రమైన ముదిగొండతో పాటు మండల అయా గ్రామాల అభివృద్ధిలో భాగంగా రాష్ట్ర డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క చొరవతో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ డైరీతో మండలలో నూతన వాతావరణంతో పాటు అభివృద్ధి అడుగులకు నాంది పలికాయి, కానీ ఇందిరమ్మ డైరీ నిర్మాణం పేరుతో సర్వే నెం: 403/1లో నిత్యం గ్రామస్తులు నడిచే రహదారిని అక్రమంగా పూర్తిగా మూసి వేసిన డైరీని నిర్మించిన వ్యక్తులపై చర్యలు తీసుకొని, అట్టి రహదారిని మరల గ్రామస్తులకు ఇవ్వాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గత రెండు నెలలుగా ఈ రహదారిపై అధికారులకు తెలియజేసిన ఫలితం లేకుండా పోతుందని, వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. స్పందించిన కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మండల అధికారులకు వెంటనే ఈ సమస్యను క్లియర్ చేయాలని అదేశించారు. దీనితో పాటు మండలంలోని పలు సమస్యలపై కూడా కలెక్టర్ దృష్టికి తీసుకెలినట్లు యూత్ లీడర్ మల్లారపు ఉపేందర్ తెలిపారు.

# పేదలకు గృహవసతి కల్పించడంలో దేశానికే తెలంగాణ తలమానికం

**- ఇప్పటివరకు 3 లక్షల ఇండ్ల మంజూరు**
**- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



పాలేరు, జూన్ 30 ( నిజం చెపుతాం న్యూస్ )నిరుపేదలకు గృహ వసతి కల్పించడంలో భారత దేశంలోనే తెలంగాణ రాష్ట్రం తలమానికంగా నిలిచేలా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని చేపడుతున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. దేశంలో ఏ ప్రభుత్వంకూడా 5లక్షల రూపాయిలతో ఇండ్లను నిర్మించడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసే ఇండ్లతో సంబంధం లేకుండా రాష్ట్రంలో అర్హులైన ప్రతిఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నామని వెల్లడించారు. పేదవాడికి మరింత చేయూత ఇవ్వాలన్న ఆశయంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి ఆదేశాల మేరకు ఒక్కో ఇంటికి 40 మెట్రిక్ టన్నుల ఇసుకను ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లపై సోమవారం నాడు మంత్రిగారు అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ,పేదవారికోసం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడం ద్వారా రాష్ట్రంలో గుడిసెలు అనేవి లేకుండా చేయాలన్నదే ఈ ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమన్నారు. స్వరాష్ట్రంలో సొంత ఇంటి కోసం నిరుపేదలు కన్న కలలు గత ప్రభుత్వ నిర్వాకం వల్ల కలగానే మిగిలిపోయాయన్నారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం పేదలు కన్న కలలను సాకారం చేస్తోందన్నారు. ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గానికి 3,500 ఇండ్ల చొప్పున 22,500 కోట్ల రూపాయిలతో 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని ఈ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ఇప్పటి వరకు 3 లక్షల ఇండ్లను మంజూరు చేశామని ఇందులో 1 లక్షా 23 వేల ఇండ్లు వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయని తెలిపారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణ బిల్లుల కోసం లబ్దిదారులు ఎదురు చూడాల్సిన పరిస్దితి లేకుండా ప్రతి సోమవారం నేరుగా లబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లోకే నిధులను జమచేస్తున్నట్లు వెల్లడించారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, నిర్మాణంలో కొన్ని జిల్లాల పనితీరు మెరుగుపడాల్సిన అవసరం ఉందని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ కొలిక్కివచ్చిన నేపథ్యంలో పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై దృష్టి సారించాలని ఇందుకు అవసరమైన స్థలాలను గుర్తించాలని వీలైనంత త్వరలో పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన కార్యాచరణను రూపొందించాలని అధికారులకు సూచించారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్తో పాటు వరంగల్, మహబూబ్నగర్, నిజామాబాద్, కరీంనగర్, నల్గొండ, తదితర పట్టణాలలో కూడా ఇదే విధానాన్ని అమలుచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.

# కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ లోకి భారీ చేరికలు...

శేరిలింగంపల్లి, జూన్ 30 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని, అహర్నిశలు కష్టపడి పనిచేసిన నాయకులకు తగిన న్యాయం జరగకపోవడంతో, తెలంగాణ వ్యాప్తంగా కాంగ్రెస్ ఖాళి అవుతున్న విషయం విదితమే, ఈ నేపథ్యంలో తెలంగాణకు బిఆర్ఎస్ పార్టీతోనే భవిష్యత్ ఉందని, కేసీఆర్, కేటీఆర్ నాయకత్వంలోనే తెలంగాణ ఉన్నత స్థాయిలో నిలుస్తుందని బలంగా నమ్ముతూ, ఈరోజు సీనియర్ నాయకులు సాయి నందన్ ముదిరాజ్ ఆధ్వర్యంలో, గ్రేటర్ హైదరాబాద్ బిఆర్ఎస్ యూత్ మాజీ వైస్ ప్రెసిడెంట్ మారబోయిన రవి యాదవ్ సమక్షంలో, పాపి రెడ్డి కాలనీ నుండి దాదాపు 100 మంది కాంగ్రెస్ కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మారబోయిన రవి యాదవ్ వారందరికీ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా స్వగతం తెలిపారు. రవి యాదవ్ మాట్లాడుతూ"గత పదేళ్లు కెసిఆర్ చేసిన అభివృద్ధిని చూసి కాంగ్రెస్ కార్యకర్తలు తమ నాయకుడు ఎలాంటి అభివృద్ధి చేయడం లేదని వారంతా



బిఆర్ఎస్ లో చేరారు. దళిత బంధు, కళ్యాణ్ లక్ష్మి, రుణమాఫీ, 420 పార్టీ కాంగ్రెస్ పార్టీ మాటలు చెప్పడం తో తప్ప పని చేయడానికి రాదు నిన్న గచ్చిబౌలి ఔటర్ రింగ్ రోడ్ జంక్షన్ లో నూతనంగా ప్రారంభించిన పిజెఆర్ ఫ్లైఓవర్ మన బిఆర్ఎస్ పార్టీ అయామ్ లోనే 80% పనులు పూర్తి చేసుకున్నాము". ఈ



కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కే ఎన్ రాములు, డాక్టర్ రవి కుమార్, ప్రభాకర్ గౌడ్, స్వామినాథ్, గడ్డం శ్రీనివాస్ , కొండకల్ శ్రీనివాస్, వెంకటరెడ్డి, గంగాధర్ గౌడ్, శ్రీకాంత్ యాదవ్, శంకర్, అనిత, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## నాటు సారాయి స్వాధీనం కేసు నమోదు




**- ఆమనగల్ ఎక్సైజ్ సిఐ బద్యా నాద్ చౌహన్...**

మాడ్గుల జూన్ 30 (నిజం చెపుతాం): ఆమనగల్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో మాడ్గుల, ఆమనగల్,తలకొండపల్లి,కడ్తాల్ మండలాలలోని గ్రామాలలో నాటు సారాయి తయారుచేసినా,నిల్వ ఉంచినా,సారాయి తయారీకి వినియోగించే నల్ల బెల్లం, పట్టికి,నవసాగ్రం,విప్పపువ్వు అమ్మినా,ఇతర ప్రాంతాలకు రవాణా చేసిన కఠిన చర్యలు తప్పవని ఆమనగల్ ఎక్సైజ్ సీఐ బద్యానాద్ చౌహన్ హెచ్చరించారు.ఈ సందర్భంగా మండలంలోని కలకొండ గ్రామంలో వాహన తనిఖీలు నిర్వహించగా వెల్దండ మండలంలోని పోచమ్మ గడ్డ తండా నుండి మాడ్గుల మండలంలోని కలకొండ గ్రామానికి 18 లీటర్ల నాటసారాయితో వస్తున్న ఆటోను నమ్మదగిన సమాచారం మేరకు ఏపీ 22 డబ్ల్యూ 7513 నెంబర్ గల వాహనాన్ని అదుపులోకి తీసుకొని నాటు సారాయి తరలిస్తున్న వి పాండు పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేశామని ఆమనగల్ ఎక్సైజ్ సీఐ తెలిపారు.

## మంచినీరు, డ్రైనేజీ సమస్యలు తెలెత్తకుండా చర్యలు

**- కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.**



శేరిలింగంపల్లి, జూన్ 30 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి డివిజన్ లోని కాలనీలల్లో, బస్తీలలో డ్రైనేజీ సమస్యలపై జలమండలి అధికారులు వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ కృష్ణ వారి బృందంతో కలిసి ప్రత్యేక సమావేశంలో పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. పొంగుతున్న డ్రైనేజీలకు వెంటనే మరమ్మతులు చేపట్టాలన్నారు. అధికారులు, వివిధ శాఖలతో అధికారులతో కలిసి ఒకరికోకరు సమన్వయంతో పని చేయాలని, ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించేందుకు అందరూ కృషి చేయాలని సూచించారు. పాపిరెడ్డి నగర్, హెచ్ఏఎల్ కాలనీ మరియు పలు బస్తీలలో నెలకొన్న డ్రైనేజీ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. అందుకు జీఎం కృష్ణ స్పందిస్తూ కార్పొరేటర్ ఆదేశాల మేరకు డివిజన్ లో పర్యటించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ డిజిఎం నరేందర్ రెడ్డి, మేనేజర్ అభిషేక్ రెడ్డి, మేనేజర్ సందీప్ రెడ్డి, పాపిరెడ్డి నగర అధ్యక్షులు కొండల్ రెడ్డి, వార్డ్ మెంబర్ రాంబాబు, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, హెచ్ఏఎల్ కాలనీ ప్రెసిడెంట్ పరశురామ్, లింగారెడ్డి, కొండల్ రెడ్డి, కుమార్, సిద్దయ్య, శ్రీనివాస్ రెడ్డి, శంకర్, నరేందర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# పాశమైలరం పేలుడు ఘటనలో 12 మృతి







**- ఘాటైన వాసనలతో ఉక్కిరిబిక్కిరవుతున్న స్థానికులు....!**
**- ఘటనాస్థలికి ఎవరూ రావొద్దంటున్న అధికారులు....**

పటాన్ చెరు జూన్ 30 (నిజం చెపుతాం)సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు సమీపంలోని పాశమైలారం పారిశ్రామిక వాడలో ఉన్న సీగాచి కెమికల్స్ పరిశ్రమలో సోమవారం ఉదయం ఘోర ప్రమాదం సంభవించింది. రియాక్టర్ ఒక్కసారిగా పేలిపోవడంతో భారీ పేలుడు సంభవించడంతో పరిశ్రమ తునాతునకలైపోయింది. ఈ ఘటనలో ఇప్పటివరకు 12 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఉదయం 9 గంటల సమయంలో సీగాచి కెమికల్స్‌లో పని సాగుతున్న సమయంలో రియాక్టర్ ఒక్కసారిగా పేలిపోవడంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. పేలుడు ధాటికి కంపెనీ షెడ్డు పూర్తిగా కూలిపోయింది. మంటలు తక్కువ సమయంలోనే పరిశ్రమ మొత్తం ఈ ప్రమాదంలో 12 మంది ప్రాణాలు కోల్పోయారు. వారిలో ఐదుగురు కార్మికులు మంటల్లో సజీవదహనమయ్యారు. మిగతా మృతుల మరణానికి తీవ్ర గాయాలు కారణమయ్యాయని తెలుస్తోంది. శిథిలాల కింద ఇంకా 15 మంది కార్మికులు చిక్కుకుపోయి ఉండొచ్చని అనుమానించడంవల్ల మృతుల సంఖ్య మరింత పెరిగే ప్రమాదం కనిపిస్తోంది. గాయపడ్డ 38 మందిలో 20 మందిని చందానగర్ ప్రభుత్వాస్పత్రికి, మరో 18 మందిని ఇస్నాపూర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే 10 ఫైరింజన్లు ఘటనాస్థలికి చేరుకొని మంటలను అదుపులోకి తేవడానికి తీవ్రంగా శ్రమిస్తున్నాయి. శిథిలాల తొలగింపునకు భారీ క్రేన్‌లు, హైడ్రా మిషన్‌లను రంగంలోకి దించారు. అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ పూర్తిగా కూలిపోవడంతో సహాయక బృందాలు శిథిలాల కింద చిక్కుకున్న వారిని వెలికితీసేందుకు ప్రాణాపాయంగా శ్రమిస్తున్నారు. ఇప్పటి వరకు ఆ భవనం నుంచి కేవలం ఆరుగురినే బయటకు తీయగలిగారు.కెమికల్ ఫ్యాక్టరీలో మంటలతో పాటు భారీగా విషవాయువులు విడుదలవడంతో పరిసర ప్రాంతాల్లో ఘాటైన వాసనలు వ్యాపించాయి. స్థానికులు ఉక్కిరిబిక్కిరవుతూ తమ ఇళ్లలోకి చెదురుమదురుగా చేరుకుంటున్నారు. అప్రమత్తమైన అధికారులు సంఘటనా స్థలానికి ఎవరూ రావొద్దని హెచ్చరించారు. ఈ పేలుడు ఘటన రాష్ట్రాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. పరిశ్రమలో భద్రతా ప్రమాణాలు పాటించారా లేదా అన్నదానిపై విచారణ కొనసాగుతోంది. శిథిలాల తొలగింపు తర్వాత అసలు ప్రమాద స్థాయి ఎంత పెద్దదో అర్థం కానుంది.వ్యాపించడంతో కార్మికులు బయటకు పరుగులు పెట్టారు. అయినప్పటికీ, పలువురు కార్మికులు మంటల్లో చిక్కుకుపోయారు.ఈ ప్రమాదంలో 12 మంది ప్రాణాలు కోల్పోయారు. వారిలో ఐదుగురు కార్మికులు మంటల్లో సజీవదహనమయ్యారు. మిగతా మృతుల మరణానికి తీవ్ర

గాయాలు కారణమయ్యాయని తెలుస్తోంది. శిథిలాల కింద ఇంకా 15 మంది కార్మికులు చిక్కుకుపోయి ఉండొచ్చని అనుమానించడంవల్ల మృతుల సంఖ్య మరింత పెరిగే ప్రమాదం కనిపిస్తోంది. గాయపడ్డ 38 మందిలో 20 మందిని చందానగర్ ప్రభుత్వాస్పత్రికి, మరో 18 మందిని ఇస్నాపూర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే 10 ఫైరింజన్లు ఘటనాస్థలికి చేరుకొని మంటలను అదుపులోకి తేవడానికి తీవ్రంగా శ్రమిస్తున్నాయి. శిథిలాల తొలగింపునకు భారీ క్రేన్‌లు, హైడ్రా మిషన్‌లను రంగంలోకి దించారు. అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ పూర్తిగా కూలిపోవడంతో సహాయక బృందాలు శిథిలాల కింద చిక్కుకున్న వారిని వెలికితీసేందుకు ప్రాణాపాయంగా శ్రమిస్తున్నారు. ఇప్పటి వరకు ఆ భవనం నుంచి కేవలం ఆరుగురినే బయటకు తీయగలిగారు.కెమికల్ ఫ్యాక్టరీలో మంటలతో పాటు భారీగా విషవాయువులు విడుదలవడంతో పరిసర ప్రాంతాల్లో ఘాటైన వాసనలు వ్యాపించాయి. స్థానికులు ఉక్కిరిబిక్కిరవుతూ తమ ఇళ్లలోకి చెదురుమదురుగా చేరుకుంటున్నారు. అప్రమత్తమైన అధికారులు సంఘటనా స్థలానికి ఎవరూ రావొద్దని హెచ్చరించారు. ఈ పేలుడు ఘటన రాష్ట్రాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. పరిశ్రమలో భద్రతా ప్రమాణాలు పాటించారా లేదా అన్నదానిపై విచారణ కొనసాగుతోంది. శిథిలాల తొలగింపు తర్వాత అసలు ప్రమాద స్థాయి ఎంత పెద్దదో అర్థం కానుంది.

## 22వ వార్డు లో సీసీ రోడ్ పనులకు శంకుస్థాపన చేసిన షాద్ నగర్ ఎమ్ ఎల్ ఏ వీర్లపల్లి శంకర్

షాద్ నగర్ జూన్ 30 (నిజం చెపుతాం)బీ మున్సిపల్ పరిధిలోని 22వ వార్డు భగత్ సింగ్ కాలనీలో సోమవారం రోజు షాద్నగర్ స్థానిక మాజీ మున్సిపల్ కౌన్సిలర్ నడికుడ సరిత యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో 7లక్షల 50,000 వేల మున్సిపల్ నిధుల తో షాద్నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ కొబ్బరికాయలు కొట్టి సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తారు. ఈ కార్యక్రమంలో షాద్నగర్ మున్సిపల్ కమిషనర్ సునీత, షాద్నగర్ మున్సిపల్ మాజీ చైర్మన్ అగునూరి విశ్వం, మున్సిపల్ ఏఈలు రాయుడు, సాయి, కాంగ్రెస్ పట్టణపార్టీ అధ్యక్షులు చెన్నయ్య ముదిరాజ్,కాంగ్రెస్ నాయకులు బసవప్ప,తిరుపతిరెడ్డి, బాలరాజ్ గౌడ్, నడికుడ యాదగిరి యాదవ్, పెద్దరాజు, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్, శ్రీశైలం గౌడ్, మాధవులు, జమ్రుద్ ఖాన్, అర్జున్ లక్ష్మణ్, శ్రీధర్, రోమియో రమేష్, విప్పల వెంకటేష్, నరసింహులు యాదవ్,కింది భాయ్ మహేందర్, బీరప్ప,శ్రీనివాస్, నరసింహ, మంగలి సురేష్, విజయ్, కాలనీవాసులు



వర్కల నరసింహులు, సిపిఐ శ్రీను ప్రవీణ్ కుమార్, కృష్ణారెడ్డి, ఆర్పి అనురాధ,సరోజన, మైసమ్మ కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత...

మునుగోడు జూన్ 30 (నిజం న్యూస్): మునుగోడు మండలం వెలగల గూడెం గ్రామానికి చెందిన ఈదులకంటి అంజయ్య జయమ్మ దంపతుల కుమారుడు అశోక్ అకాల మరణం చెందడం జరిగినది ఇట్టి విషయం తెలుసుకున్న బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి 10000 రూపాయలు వారి కుటుంబానికి ఆర్థిక సాయం చేసి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది. మరియు బి ఆర్ఎస్ వెలగల గూడెం గ్రామ శాఖ తరపున 10000 రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మేకల శ్రీనివాస్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు సురిగి రవి, వార్డు మెంబర్ సురిగి లింగస్వామి, దాం మహేష్ యాదవ్, ఈదులకంటి శంకరయ్య,




తాందారు లింగస్వామి, డొంకల పరమేష్, ఈదులకంటి మారయ్య, ఈదులకంటి సైదులు, తదితరులు పాల్గొన్నారు...

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో యల్లాపురం పాఠశాలకు కుర్చీల బహుకరణ...

**- దాత రిటైర్డ్ హెడ్మాస్టర్ చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి సౌజన్యంతో.**

నేరేడుచర్ల, జూన్ 30(నిజం చెపుతాం న్యూస్):నేరేడుచర్ల: లయన్స్ క్లబ్ నేరేడుచర్ల అధ్యక్షులు జిలకర రామస్వామిఆధ్వర్యంలో, సోమవారం లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు, రిటైర్డ్ గెజిటెడ్ హెడ్ మాస్టర్, మండల పెన్షనర్స్ సంఘ అధ్యక్షులు చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డిఆర్థిక సహకారంతో ఈరోజు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల యల్లాపురం కు "రూ. 3000 విలువైన కుర్చీలు బహుకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధ్యక్షులు




రామస్వామి మరియు పూర్ణచంద్రారెడ్డి గారు, పాఠశాలలకు మరియు విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలను కల్పించడంలో లయన్స్ క్లబ్ ఎప్పటికీ ముందుంటుందని, విద్యాభివృద్ధికి సేవ చేయడం ఆనందదాయకమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారిని పాఠశాల తరఫున ఘనంగా సన్మానించడం జరిగిందిఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, క్లబ్ కోశాధికారి షేక్ యూసఫ్, లయన్స్ క్లబ్ సభ్యులు సరికొప్పుల నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు ధర్మరాజు, సతీష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## వాసాలమర్రి పాల సంఘం చైర్మన్ గా పలుగుల భూపాల్ ఎన్నిక

తుర్కపల్లి, జూన్ 30(నిజం చెపుతాం) : తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామ పాల సంఘం చైర్మన్ గా పలుగుల భూపాల్ ఎన్నికైనారు. నూతన డైరెక్టర్లుగా వెంకటేశం, రాజు లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ పలుగుల నవీన్ కుమార్ సన్మానించారు . ఈ సందర్భంగా నూతన చైర్మన్ మాట్లాడుతూ పాల సంఘం అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు పలుగుల రజిని కుమార్, పాల సంఘం మాజీ చైర్మన్ పలుగుల వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు గ్యార నరసింహులు, గోనె శ్రీనివాస్, పలుగుల బిక్షపతి,



పలుగుల సత్యం, పలుగుల దేవేందర్, కొత్తటి కృష్ణ, రాజు,శ్రీకాంత్,ప్రతాప్, కొక్కొండ సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు

# పదవి విరమణ పొందుతున్న ఎస్సైని సన్మానించిన జిల్లా ఎస్పీ





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 30 (నిజం చెపుతాం)సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ జిల్లా పోలీసు కార్యాలయంలో కానిస్టేబుల్ నుండి ఎస్సై వరకు37 సంవత్సరాల పాటు విధులు నిర్వర్తించి పదవి విరమణ పొందుతున్న ఎస్సై, ఎం, వెంకటేష్ గౌడ్ గారి దంపతులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి వారి సేవలను ఎస్పీ అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పదవీ విరమణ సమయంలో ప్రతి ఉద్యోగికి సంతోషం, బాధ రెండూ ఉంటాయన్నారు. పదవీ విరమణ తర్వాత ఒక కొత్త జీవితం మొదలవుతుందని, ప్రతి ఒక్కరూ ఏదో ఒక వ్యాపకం పెట్టుకోవడం ద్వారా నచ్చిన రంగంలో ముందుకు సాగాలని సూచించారు. పదవీ విరమణ తర్వాత ఖాళీగా ఉంటే నిరుత్సాహం ఏర్పడుతుందని అలా కాకుండా సంతోషంగా కుటుంబంతో గడపాలని చెప్పారు. పదవీ విరమణ తర్వాత వచ్చే మొత్తాలను ప్రయోగాలు చేయకుండా ప్రణాళికాయుతంగా వినియోగించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరికీ ఉద్యోగ విరమణ తప్పదని అయితే అదే సమయంలో ఉద్యోగం చేస్తూనే తమ కుటుంబాలను సంతోషంగా ఉండేలా చేసుకున్న పోలీసు అధికారులు ఉద్యోగ విమణ తర్వాత మరింత చురుకుగా జీవన విధానాన్ని మలచుకోవాలన్నారు. ఏ రంగంలోనైనా కష్టపడి పని చేసినప్పుడే అందుకు తగిన గుర్తింపుతో పాటు ఉన్నత స్థానాలకు చేరుకోగలమన్నారు. పోలీస్ ఉద్యోగం ద్వారా ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం గర్వకారణమన్నారు. న్యాయం కోసం ఎదురు చూసే బాధితులకు అండగా నిలిచే అవకాశం పోలీసు ఉద్యోగం ద్వారా లభిస్తుందని, పోలీస్ ఉద్యోగం ఎంతో ఉన్నతమైనదని చెప్పారు.పదవీ విరమణ అనంతరం ప్రభుత్వం నుంచి వారికి చెందాల్సిన జీపీఫ్ , ఇన్స్యూరెన్స్, భద్రత సాంక్షన్ బిల్స్ అందజేశారు.రావాల్సిన బెనిఫిట్స్ ను త్వరగా అందేలా చూడాలని సెక్షన్ అధికారులను ఆదేశించారు.ఈ పదవీ విరమణ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి ఇన్చార్జి అదనపు ఎస్పీ, ఉ మామహేశ్వరరావు, రిజర్ ఇన్స్పెక్టర్, అప్పల నాయుడు, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై, రామేశ్వర్ రెడ్డి, జిల్లా పోలీస్ కార్యాలయం సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఫిర్యాదులపై పోలీసు అధికారులు,స్పందించాలి





## - జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 30 (నిజం చెపుతాం)ప్రతి సోమవారం రోజు వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయములో నిర్వహించే ప్రజావాణిలో భాగంగా జిల్లాలో నేడు వివిధ ప్రాంతాల నుండి 14 మంది పిర్యాదుదారులు వివిధ సమస్యలపై నేరుగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ కి ఫిర్యాదులు అందించారు. ఫిర్యాదు చేసిన ప్రతి ఫిర్యాదుపై వనపర్తి ఎస్పీ స్పందించి స్వయంగా ఫిర్యాదును పరిశీలించి సంబంధిత పోలీస్టేషన్ అధికారులకు తక్షణమే సదరు ఫిర్యాదులపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశాలు జారీ చేశారు.దీనితో ఫిర్యాదుదారులకు న్యాయం జరుగుతుందనే బరోసాను కలిగించే విధంగా జిల్లా ఎస్పీ చర్యలు తీసుకోవడంపై వచ్చిన ఫిర్యాదుదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.నేడు ప్రజావాణిలో మొత్తం 14 ఫిర్యాదుల్లో 8,భూతగాదాల ఫిర్యాదులు,4,కుటుంబ తగదాల ఫిర్యాదులు 2, పరస్పర గొడవల కు సంబంధించిన ఫిర్యాదులు వున్నాయి.

# రవాణా శాఖ మంత్రిని కలిసిన వనపర్తి ఎమ్మెల్యే

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 30 (నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ ని సోమవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రత్యేకంగా కలిశారు.వనపర్తి జిల్లా కేంద్రంలో రవాణా శాఖ (ఆర్టీవో)నూతన కార్యాలయ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా ఆయన మంత్రిగారి దృష్టికి తీసుకెళ్లడంతో అందుకు సానుకూలంగా స్పందించిన ఆయన...వనపర్తి మండలం అప్పాయపల్లి గ్రామ శివారులో రూ 9.50 కోట్లతో జిల్లా రవాణా శాఖ కార్యాలయాన్ని నిర్మించేందుకు త్వరలోనే జీవో జారీ చేయనున్నట్లు మంత్రి పేర్కొన్నారని ఎమ్మెల్యే తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మంత్రి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



# మహేష్ కుమార్ గౌడ్‌తో ఎమ్మెల్యే ప్రత్యేక భేటీ

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 30 (నిజం చెపుతాం) తెలంగాణ ప్రదేశ్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి సోమవారం ప్రత్యేకంగా సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గంలోనీ రాజకీయ సమీకరణలపై ప్రత్యేకంగా చర్చించినట్లు తెలిపారు.ఆయన దృష్టి లో ఉంచిన పలు అంశాల పట్ల సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.అనంతరం జూలై 4వ తేదీన హైదరాబాద్ లోని లాల్ బహుదూర్ స్టేడియంలో నిర్వహించే గ్రామ అధ్యక్షుల బహిరంగ సభ సక్సెస్ కు సంబంధించిన పలు అంశాల గురించి వారు చర్చించినట్లు ఎమ్మెల్యే చెప్పారు.



# పౌర హక్కుల దినోత్సవం నిర్వహణ

చందుర్తి జూన్ 30(నిజం న్యూస్): చందుర్తి మండలం కిష్టంపేట గ్రామం లో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కిష్టంపేట పంచాయతీ సెక్రటరీ మాట్లాడతూ, రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ బి ఝా ఆదేశాల ప్రకారం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు.పౌర హక్కులకు ఎలాంటి భంగం కలిగినా చట్టపరమైన చర్యలు చేపట్టి హక్కుల సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో వైద్య అధికారి మౌనిక, చందుర్తి హెడ్ కానిస్టేబుల్ రంగా రాజన్, కిష్టంపేట ఎంపీ పిఎస్ ఉపాధ్యాయులు శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ తిరుపతి, కిష్టంపేట మాజీ సర్పంచు లు, కొమ్ము నరేష్, అంబిరి కల్పనా నరేష్, సత్తి రెడ్డి,కొమ్ము రాజయ్య, మాజీ ఎంపిటిసి మొకానపెల్లి మంజుల దేవరాజు, గ్రామస్తులు, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.






# ప్రజావాణి ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకూడదు





## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 30 (నిజం చెపుతాం)సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్యతో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ముఖ్యమంత్రి ప్రజావాణి, మంత్రి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. నేడు ప్రజావాణికి మొత్తం 87 ఫిర్యాదులు వచ్చాయి ప్రజల ఫిర్యాదులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని అధికారులను సూచించారు.కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వా

# ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్యం అందించాలి





## - రాష్ట్ర సి.ఈ.వో ఆరోగ్యశ్రీ పి.ఉదయ్ కుమార్

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 30 (నిజం చెపుతాం)సోమవారం ఆరోగ్యశ్రీ సి.ఈ.ఓ వనపర్తి జిల్లా పర్యటన సందర్భంగా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పుష్పగుచ్చం తో స్వాగతం పలికారు. అనంతరం సి. ఈ. ఓ జిల్లా కలెక్టర్ తో కలిసి మెడికల్ కళాశాలను సందర్శించారు. వందపర్తి మెడికల్ కళాశాలతో పాటు ప్రభుత్వ ఆసుపత్రి, మాతా శిశు వైద్య శాల పై కళాశాల ప్రిన్సిపాల్ కిరణ్మయి ప్రొజెక్టర్ ద్వారా ప్రస్తుతం ఉన్న మౌలిక సదుపాయాలు,అవసరం ఉన్న మౌలిక సదుపాయాల పై వివరణ ఇచ్చారు. ప్రొఫెసర్ లు, అసోసియట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్ల కొరత ఉందని, విద్యార్థులకు ట్రాన్స్పోర్టేషన్, క్యాడవర్ ల కొరత ఉందని సి.ఈ.ఓ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన సి.ఈ.ఓ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. అనంతరం వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. ఆసుపత్రికి డయాలసిస్ కేంద్రాన్ని పరిశీలించిన సి. ఈ. ఒ అక్కడ ఉన్న వసతులు, ఎంతమంది డయాలసిస్ చేయించుకుంటున్నారు, ఉన్న సమస్యలు ఏంటని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆరోగ్యశ్రీ సిబ్బందితో మాట్లాడారు. ప్రతి రోజు ఎన్ని ఆరోగ్యశ్రీ క్లెయిమ్ లు చేస్తున్నారు? అసలు వస్తున్న అవుట్ పేషంట్లు ఎంత ఐ.పి ఎంత ఆరోగ్యశ్రీ ఎంతమందికి ఏ విధంగా నమోదు చేస్తున్నారు, ఉదయాన్నే విధులకు రిపోర్టు చేయగానే ఎవరు ఎలాంటి పనులు చేస్తున్నారు అనే వివరాలు ప్రశ్నించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యం అందించడమే కాకుండా అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ సేవలు అందించడం ఆన్లైన్ లో ఎప్పటికప్పుడు నమోదు చేయడం జరగాలని ఆదేశించారు. ఆసుపత్రిలో ఉన్న అన్ని పడకలను సద్వినియోగం చేసుకునే విధంగా చూడాలని అదేవిధంగా రోగుల వివరాలు ఆన్లైన్ పోర్టల్ లో నమోదు చేయాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా మెడికల్ కో ఆర్డినేటర్ డా. రమాదేవి, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ కిరణ్మయి, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెంట్ డా.రంగారావు, ఇతర డాక్టర్లు, వైద్య సిబ్బంది తదితరులు సి ఈ.ఓ వెంట ఉన్నారు.

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ...

చందుర్తి జూన్ 30(నిజం న్యూస్): చందుర్తి మండలం కిష్టంపేటలో వద్నల తిరుపతి, స్వప్న ఇంటి నిర్మాణానికి మాజీ ఎంపిటిసి మొకానపెల్లి దేవరాజు, మంజుల భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలందరికీ ఇళ్లు కట్టించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అర్హులైన లబ్ధిదారులు ఇల్లు కట్టుకోవడానికి ముందుకు వస్తే ప్రభుత్వం తరపున మంజూరు చేయడానికి తాము ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమం లో కిష్టంపేట పంచాయతీ సెక్రటరీ పర్శరాములు, ఫీల్డ్ అసిస్టెంట్ గసికంటి శంకర్, మాజీ సర్పంచ్ సత్తి రెడ్డి, నాయకులు నాగిరెడ్డి, గంగుల పరమేష్ పాల్గొన్నారు.



# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం శాంతియుత దీక్షకు బీసీ సంక్షేమ సంఘం సంఘీభావం

## - దీక్షలో మాట్లాడుతున్న డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి జూన్ 30(నిజం న్యూస్)వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని తెలంగాణ అమరవీరుల స్థూపం దగ్గర ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన శాంతియుత దీక్షకు బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ సంఘీభావం తెలిపారు. దీక్షను ఉద్దేశించి డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం నిరంతరం అలుపెరుగని పోరాటం చేసిన ఉద్యమకారులకు అప్పటి తొలి తెలంగాణ టిఆర్ఎస్ ప్రభుత్వము కేసీఆర్ రెండు సార్లు ప్రభుత్వం చేపట్టిన తెలంగాణ రాష్ట్రంలో రోడ్ల నిర్బంధం, రైల్ రోకోలు, సకల జనుల సమ్మెలు చేసిన ఉద్యమకారులకు పట్టించుకోక ఎటువంటి న్యాయం చేయలేదని అన్నారు. 2023 సంవత్సరంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ఎన్నికల మానిఫెస్టో లో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, 25 వేల పెన్షన్, ఫ్రీగా రైల్వే, బస్సు పాస్ లతోపాటు ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు ఇస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలతో తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులను ఇప్పటికైనా ఇచ్చిన హామీలను అమలు చేసి ఆదుకోవాలని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాట నిలబెట్టుకోక పోతే తెలంగాణ రాష్ట్రంలో అందరిని కలుపుకొని ఉద్యమించడం జరుగుతుందని ప్రభుత్వాన్ని డ్యాగల శ్రీనివాస్ హెచ్చరించారు. దీక్ష అనంతరం దీక్షలో పాల్గొన్న ఉద్యమ నాయకులను డ్యాగల శ్రీనివాస్ నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం పట్టణ ఉపాధ్యక్షులు బేతి విశ్వబంధు (భాస్కర్), మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, పట్టణ కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్, యువజన సంఘం కార్యదర్శి గోపగాని నాగరాజు గౌడ్, బీసీ సంఘం నాయకులు నూనె రంజిత్ ముదిరాజ్, మారపాక రమేష్ ముదిరాజ్, శీరంశెట్టి రాజేందర్ లతో పాటు బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# డిస్మిస్ ఐన జేఎంఇటి లకు త్వరలో..ఉద్యోగ ఆర్డర్ లు ఇచ్చేందుకు అంగీకరించిన యాజమాన్యం

**- డిస్మిస్ ఐన జేఎంఇటి లకు త్వరలో..ఉద్యోగ ఆర్డర్ లు ఇచ్చేందుకు అంగీకరించిన యాజమాన్యం**



రామగుండం జూన్ 30, (నిజం న్యూస్)జూన్ 27 న కొత్తగూడెంలో.. యాజమాన్యం తో జరిగిన స్ట్రక్చర్ కమిటీ సమావేశం వివరాలను వెల్లడించిన వాసిరెడ్డి సీతారామయ్య.సింగరేణి లో వివిధ కారణాల వల్ల డిస్మిస్ ఐన 143 మంది జేఎంఇటి లకు తిరిగి ఉద్యోగాలు ఇచ్చేందుకు యాజమాన్యం అంగీకరించిందని,గుర్తింపు సంఘం ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పేర్కొన్నారు.సోమవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో,జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ...జూన్ 27 న,కొత్తగూడెం లో గుర్తింపు సంఘం ఏఐటియుసి తో యాజమాన్యం జరిపిన స్ట్రక్చర్ కమిటీ సమావేశాల వివరాలను వెల్లడించారు.సింగరేణి లో గత ఐదారు సంవత్సరాల నుండి స్ట్రక్చర్ కమిటీ సమావేశాలు జరుగక కార్మికుల సమస్యలు పరిష్కారం కాక పెండింగ్ లో ఉన్నాయని, ఏఐటియుసి గుర్తింపు సంఘంగా గెలిచిన తరువాత యాజమాన్యం తో క్రమ పద్ధతిలో స్ట్రక్చర్ సమావేశాలు ఏర్పాటు చేయించి కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని ఆయన అన్నారు.ముఖ్యంగా సింగరేణి లో క్లరికల్ విభాగంలో లో ఖాళీగా ఉన్న 360 పోస్ట్ ల భర్తీ కోసం యాజమాన్యం నోటిఫికేషన్ విడుదల చేయడం వల్ల దాదాపు ఐదు వేల మంది కార్మికులు దరఖాస్తు చేసుకున్నారని, వాటిని మెరిట్ ఆధారంగా పరీక్షలు నిర్వహించి భర్తీ చేయాలని యాజమాన్యాన్ని కోరడం జరిగిందని ఆయన అన్నారు,యాజమాన్యం పరీక్షలు నిర్వహించి అట్టి పోస్టులను భర్తీ చేస్తామని అంగీకరించారని ఆయన అన్నారు. అదేవిధంగా యాక్టింగ్ క్లర్క్ లు అట్టి పోస్టులను భర్తీ చేయాలని కోర్టు కు వెళ్ళారని, ఇంకా ఏమైనా ఖాళీలు ఉంటే యాక్టింగ్ క్లర్క్ లకు అవకాశం కల్పించాలని కోరడం జరిగిందని ఆయన అన్నారు.అదే విధంగా,మైనింగ్ స్టాఫ్, ట్రేడ్స్ మెన్ విభాగంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని,యాక్టింగ్ చేసిన వారికి అర్హులకు ప్రమోషన్ లు ఇవ్వాలని కోరితే యాజమాన్యం అంగీకరించిందని ఆయన పేర్కొన్నారు.క్యాంటీన్ లలో కార్మికులకు ఇస్తున్న సబ్సిడీ ని పెంచాలని అడిగితే ఒప్పుకున్నారని ఆయన పేర్కొన్నారు. వివిధ కారణాల వల్ల డిస్మిస్ ఐన కార్మికులకు తిరిగి ఉద్యోగాలు కల్పించాలని ఏదైనా సంవత్సరంలో వంద మస్టర్లు ఉంటే తీసుకోవాలని కోరితే యాజమాన్యం పరిశీలిస్తామని చెప్పారని ఆయన అన్నారు.యూనియన్ పేర్కొన్న పలు సమస్యల్ని పరిష్కరించడానికి యాజమాన్యం అంగీకరించిందని ఆయన అన్నారు.గుర్తింపు సంఘంగా ఏఐటియుసి గెలిచిన తరువాత,కార్మికుల సంక్షేమం కోసం,వారి హక్కుల సాధన కోసం కోడ్ ఆఫ్ డిసిప్లిన్ ప్రకారం యాజమాన్యం తో మాట్లాడి,పరిష్కారం చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.కొన్ని కార్మిక సంఘాలు యాజమాన్యంతో మాట్లాడిన సమస్యలను మేమే మాట్లాడుతున్నామని చెప్పడంలో అర్థం లేదని ఆయన అన్నారు.ఇంకా ఈ సమావేశంలో.. ఏఐటియుసి కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి,ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం,బ్రాంచి ఆఫీస్ బేరర్ సిర్ర మల్లికార్జున్,ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళ కాంగ్రెస్ మండల కమిటీ సభ్యుల నియామకం...

**- నియామక పత్రాలను అందించిన మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ.**



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జీ జూన్ 30(నిజం న్యూస్)చెన్నారావుపేట మండలంచెన్నారావుపేట మండల మహిళ కాంగ్రెస్ నూతన కమిటీ ని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారి ఆదేశాల మేరకు మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు బండి పద్మ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు...ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ హాజరై నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందించారు.. మహిళ కాంగ్రెస్ బ్లాక్ కార్యదర్శి గా మాజీ ఎంపిటిసి ధోని కమలమ్మ మహిళ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షురాలుగా ఊడుగుల పద్మ లావుడ్యా శాంతి ప్రధాన కార్యదర్శి గా భూక్య మమత అనుముల సుకన్య కార్యదర్శులుగా దారవత్ సునీత నాగోతు శౌరి సహాయ కార్యదర్శిలుగా ఉప్పులుతుల లలిత ముదురు సుగుణ భూక్య సుజాత లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ మండల కమిటీ లో అవకాశం ఇవ్వడానికి సహకరించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారికి మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు పార్వతమ్మ గారికి మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ గారికి మండల అధ్యక్షురాలు పద్మ కి ఆయా గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులకు బ్లాక్ కాంగ్రెస్ జిల్లా కాంగ్రెస్ కమిటీ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు..మండలంలో గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని వారు అన్నారు..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన చేపట్టిన ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని బలోపేతం చేస్తామని వారు అన్నారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ మండల ఉపాధ్యక్షుడు నన్నెబొయిన రమేష్ యాదవ్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సయ్య గౌడ్ మండల నాయకుడు మైబు సింగ్ రాథోడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాజీ సర్పంచ్ తూటి పావని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు రామరపు శిరీష జిల్లా కో ఆర్డినేటర్ కోతి మమత సునీత రాధిక అనూష తదితరులు పాల్గొన్నారు..

# జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో జాబ్ మేళ

మహబూబాబాద్, జూన్.30, టౌన్ రిపోర్టర్,హెచ్ ప్రవీణ్ (నిజం న్యూస్) మహబూబాబాద్ జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో, శ్రీ రైతు మిత్ర ఆర్గానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, మహబూబాబాద్ కంపెనీలో అర్హత కల్గిన స్త్రీ/పురుష అభ్యర్దులకు ఉద్యోగవకాశాలను కల్పించుటకు తేది: 02.07.2025 న జిల్లా ఉపాధి కార్యాలయం లో జాబ్ మేళ నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి టి.రజిత నేడు ఒక ప్రకటనలో తెలిపారు అభ్యర్థులు 20 నుండి 32 సంవత్సరాలు(పురుషులు మరియు మహిళలు) వయసు కలిగి %ూాజ% నుండి ఏదైనా డిగ్రీ వరకు చదివిన నిరుద్యోగ అభ్యర్థులు కంపెనీలోని సేల్స్ మేనేజర్లు, ఫీల్డ్ ఆఫీసర్లు పోస్టులకు అర్హులని అన్నారు అర్హత, ఆసక్తి కల్గిన అభ్యర్దులు తేది: 02.07.2025 న ఉదయం 10.30 గం. ల నుండి మద్యాహ్నం 2.00 గం.ల వరకు జిల్లా ఎంప్లాయ్ మెంట్ కార్యాలయం లో జరుగు జాబ్ మేళాకు తమ విద్యార్హతల సర్టిఫికెట్లు, రెజ్యూమ్ తో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని అన్నారు మరిన్ని వివరాలకు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కె. వెంకటేశ్వర్లు 9848042451, ఆఫీస్ నెం.9951523646 సంప్రదించి వివరాలు పొందవచ్చునని పేర్కొన్నారు.

# ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులను ఘనంగా సన్మానించిన పోలీస్ కమీషనర్



రామగుండం జూన్ 30, (నిజం న్యూస్) శేష జీవితం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలి:పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా.రామగుండం పోలీస్ కమిషనరేట్లో సుదీర్ఘకాలంగా విధులు నిర్వహించి నేడు ఉద్యోగవిరమణ పొందిన పోలీస్ అధికారులను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఘనంగా సత్కరించారు.పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఏర్పాటు చేసిన కార్యక్రమములో ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులు ఎస్.ఐ కె. వెంకటేశ్వర్ రావు,ఎన్ చంద్రశేఖర్,ఎం.అంజయ్య ఆర్ఐ లను పోలీస్ కమిషనర్ పూలమాల వేసి శాలువాతో ఘనంగా సత్కరించడంతో పాటు,వారికి జ్ఞాపికలను అందజేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ...సుదీర్ఘ కాలం క్లిష్టమైన పరిస్థితుల్లో సమర్థవంతంగా విధులు నిర్వహించి ప్రస్తుతం పదవీవిరమణ చేస్తున్న పోలీస్ అధికారులు వారి పదవీ సమయంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కోవడంతో పాటు,కొన్ని సమయాల్లో శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వహించి వీరు భవిష్యత్తు తరం పోలీసులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తారని, ఉద్యోగవిరమణ చేసిన పోలీసు అధికారులు తమ ఆరోగ్యం కోసం నిరంతరం యోగ లేదా వ్యాయామాన్ని కొనసాగించడంతో పాటు,వారి కుటుంబ సభ్యులతో సమయాన్ని కేటాయించాలని శేష జీవితం కుటుంబ సభ్యులు పిల్లలతో హాయిగా ఆనందోత్సవాలతో జీవితం గడపాలని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమం లో.. అడిషనల్ డీసీపీ సి. రాజు,స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మల్లారెడ్డి,ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్,ఏఓ శ్రీనివాస్,సిసి ఆర్ బి ఇన్స్పెక్టర్ సతీష్, ఆర్ఐ లు దామోదర్, మల్లేశం,వామన మూర్తి,శ్రీనివాస్, రామగుండం ంపోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లకుంట పోచ లింగం పాటు, పదవీవిరమణ పొందిన పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించాలి





**- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

మహబూబాబాద్, జూన్.30 టౌన్ రిపోర్టర్,హెచ్చు ప్రవీణ్( నిజం న్యూస్ )ప్రజలు తమ సమస్యలకై ప్రజావాణి లో సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ రెవెన్యు అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మాచారీ తో కలిసి గ్రీవెన్స్ లో ప్రజల నుండి వినతులను స్వీకరించారు ఈ సందర్బంగా కేసముద్రం మండలం రంగాపురం గ్రామానికి చెందిన లేదల్ల రమాదేవి మహబూబాబాద్ మండలం సింగారం గ్రామంలో గల తన తండ్రి పేరు పైన ఉన్న భూమి ఇతరులకు పేరు మార్పిడి ఎలా జరిగింది, ఏవిధమైన పత్రాలు సమర్పించారో తెలుపగలరని సమాచార హక్కు చట్టం దరఖాస్తు ద్వారా ప్రజావాణిలో కోరారు తొర్రూరు మండలం మడిపల్లి గ్రామానికి చెందిన సరోజన తను గతంలో రిజిస్ట్రేషన్ చేసుకున్న మడిపల్లి శివారులో ఉన్న భూమి ప్రొహిబిటెడ్ భూమి అని చూపిస్తుందని అట్టి దానిని సరిచేయగలరని కోరారు కేసముద్రం మండలం కాట్రపల్లి గ్రామినికి చెందిన బోడ కవిత తను భర్త ను కోల్పోయి ఒంటరిగా ఎటువంటి ఆధారం లేకుండా జీవిస్తున్నానని, తనకు ఇందిరమ్మ ఇల్లు రానీయకుండా కొంతమంది ఇందిరమ్మ ఇళ్ళ కమిటీ సభ్యులు ప్రయత్నిస్తున్నారని, తన కుటుంబ పరిస్థితి అలోచించి తనకు ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా న్యాయం చేయాలని కోరారు పట్టణంలోని బాబాగుట్ట ఎర్రబోడ్ కాలనీకి చెందిన షేక్ జరీనా తనకు ఖాళీ స్థలం ఉన్నదని, ఇల్లు లేదని ప్రభుత్వం వారు మంజూరు చేసే ఇందిరమ్మ ఇల్లు ఇప్పించి న్యాయం చేయాలని కోరారు నెల్లికుదురు మండలం శ్రీరామగిరి గ్రామానికి చెందిన గొల్లపల్లి రామనాథం తన తండ్రి పేరున ఉన్న భూమి మా ఇతర కుటుంబ సభ్యులు తమకు ఉన్న భూమి కంటే ఎక్కువ భూమి తమ పాస్ బుక్ లో నమోదు చేపించుకొని, ప్రభుత్వం నుండి రావాల్సిన లబ్దిని పొందుతున్నారని అట్టి సర్వే నెంబర్ లను సర్వే చేపించి తనకు రావలసిన భూమి ఇప్పించగలరని కోరారు ఈ రోజు నిర్వహించిన ప్రజావాణీ లో వచ్చిన ( 148 ) దరఖాస్తులను వివిధ శాఖ ల అధికారులకు సమస్యల పరిష్కారానికై అధికారులను ఆదేశించారు ఈ ప్రజావాణిలో జెడ్.పి. సీఈఓ పురుషోత్తం, డి.ఆర్.డి.ఓ మధుసూధనరాజు, హౌసింగ్ డి.ఈ రాజయ్య, ఏ.డి.సర్వే ల్యా%శీ%డ్ నరసింహమూర్తి, డి.ఎం.ఇండస్ట్రీ శ్రీమన్నారాయణ, డి.ఎస్.ఓ ప్రేం కుమార్, బి.సి, ఎస్.సి, ఎస్.టి, మైనారిటీ డెవలప్మెంట్ అధికారులు నరసింహస్వామి, శ్రీనివాసరావు, శ్రీనివాస్, డి.డి.గ్రౌండ్ వాటర్ సురేష్, ,డి.హెచ్.ఓ మరియన్న, డి.సి.ఓ వెంకటేశ్వర్లు, ట్రైబల్ వేల్ఫేర్ అధికారి దేశీరాం, ఎంప్లాయ్మెంట్ అధికారి రజిత, మత్స్య శాఖ అధికారి వీరన్న, ఎల్.డి.ఎం.సత్యన్నారాయణ మూర్తి, పెన్షన్ అధికారి శంకర్, కలెక్టరేట్ ఏ.ఓ పవన్ కుమార్, సి.సెక్షన్ సూపరింటెండెంట్ వినోద్, భూభారతి కోఆర్డినేటర్ సురేష్, మండలాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణపు పనులను పరిశీలించిన పురపాలిక చైర్ పర్సన్ కోనేటి పుష్పలత

జడ్చర్ల మే 30, (నిజం చెపుతాం)జడ్చర్ల పురపాలిక పరిధిలోని 14 వ వార్డు సంజీవయ్య కాలనీ పోస్ట్ ఆఫీస్ వెనక డ్రైనేజీలపై కవర్ స్లాబుల నిర్మాణం మున్సిపల్ జనరల్ ఫండ్ రూపాయలు 2లక్షల నిధులతో చేపట్టడం జరిగినది.అట్టి పనులను ఈరోజు పురపాలిక చైర్పర్సన్ కోనేటి పుష్పలత పరిశీలించారు.స్థానిక నాయకులు కోనేటి నరసింహులు,శేఖర్,కాంట్రాక్టర్ జావీద్ పాల్గొన్నారు.



# భూపాలపల్లి ఆర్టీసీ బస్సు డిపోలో డ్రైవర్ అంబాల సాంబయ్య పదవీ విరమణ సన్మాన మహోత్సవంలో ఎమ్మెల్యే గండ్ర



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) జూన్ 30: టీజీఎస్ఆర్టీసీలో ఉద్యోగం చేయడం అంటే చాలా శ్రమతో కూడుకున్నదని, ప్రతీ ఉద్యోగి సంస్థ యొక్క అభివృద్ధి కోసం విధుల్లో చేరిన నాటి నుండి అహర్నిశలు కృషి చేస్తారని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండలం కర్కపల్లి గ్రామానికి చెందిన అంబాల సాంబయ్య గత 28 ఏళ్లుగా టీజీఎస్ఆర్టీసీలో బస్సు డ్రైవర్ విధులు నిర్వర్తిస్తున్న ఆయన పదవీ విరమణ సన్మాన మహోత్సవం ఈరోజు భూపాలపల్లి లోని ఆర్టీసీ డిపోలో జరిగింది. ఈ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హాజరయ్యారు. ముందుగా సాంబయ్య దంపతులకు ఎమ్మెల్యే పూలమాల వేసి శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. గణపురం మండలం కరకపల్లి గ్రామానికి చెందిన సాంబయ్య గత 28 ఏళ్లుగా ఆర్టీసీలో బస్సు డ్రైవర్ గా పనిచేసి భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలతో పాటు అధికారుల, తోటి ఉద్యోగుల మన్ననలను పొందారని ఎమ్మెల్యే అన్నారు. ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పదని.. అయితే ఇన్ని రోజులు వారు ఎలాంటి సేవలందించారన్నది చాలా రోజుల పాటు గుర్తుంటుందన్నారు. ముఖ్యంగా ఆర్టీసీలో సుదీర్ఘకాలం పాటు చేయడం చాలా శ్రమతో కూడుకున్నదన్నారు. డ్రైవర్లు, కండక్టర్లు, డిపోలో పని చేసే ఇతర సిబ్బంది శారీరక శ్రమ అంతా ఇంతా కాదన్నారు. వీరంతా ప్రతి రోజు పని చేస్తేనే ఎన్నో వేల మంది తమ తమ గమ్యస్థానాలకు సురక్షితంగా చేరుతారన్నారు. ఈరోజు పదవీ విరమణ పొందుతున్న సాంబయ్య ఇన్ని రోజులు పాటు చాలా కష్టపడ్డారని, ఇక నుంచి కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు, ఆర్టీసీ కార్మికులు ఉన్నారు.

# ప్రజా సేవల్లో జయశంకర్ ఫౌండేషన్

**- చైర్మన్ అయిలి మారుతీ**





జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) జూన్ 30: భూపాలపల్లి మొదటి వార్డ్ సెగ్గంపల్లి గ్రామానికి చెందిన జోగుల రాములు ఇల్లు గత కొన్ని సంవత్సరాల క్రితం నుండి పై కప్పు పెంకులు జారి సరిగ్గా లేకపోవడంతో వర్షాకాలంలో వారి ఇల్లు కురవడం వల్ల చిన్నపిల్లలతో వారి నిరుపేద కుటుంబం చాలా ఇబ్బందులు పడుతున్న విషయాన్నీ గమనించిన బామండ్లపల్లి అశోక్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతికి తెలిజేయడం జరిగింది. ఆ విషయాన్ని గమనించిన చైర్మన్ అయిలి మారుతి వెంటనే స్పందించి వారికి కావలసిన నిత్యావసర సరుకులు, ఇంటి పై కప్పడానికి కవర్, పిల్లలకు బట్టలు అందించారు. అలాగే ఈ కార్యక్రమంలో బామాండ్లపల్లి అశోక్ పాల్గొని ఆ నిరుపేద కుటుంబానికి తన వంతుగా 2000/- రూపాయలు వారికీ ఆర్థిక సహాయంగా అయిలీ మారుతి చేతుల మీదగా ఆ కుటుంబానికి అందించడం జరిగింది. వీరు చేసే ఆ సహాయాన్ని ఆ కుటుంబ సభ్యులు ఏడుస్తూ మరియు ఆనందాన్ని పంచుకోవడం జరిగింది.కావున ఇలాంటి కార్యక్రమాలు ఇంకా ఎన్నో ఎన్నో చెయ్యాలని, పేదప్రజలకు అండగా నిలవాలని కోరుకుంటూ ఆ జయశంకర్ ఫౌండేషనికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# చక్రి కుటుంబాన్ని సింగరేణి యాజమాన్యం ఆదుకోవాలి..



రామగుండం జూన్ 30, (నిజం న్యూస్) యాజమాన్యం బ్యాంకుతో చేసుకున్న ఒప్పందాన్ని అమలు చేయాలి. మరణించిన కార్మిక కుటుంబాలు ఆదుకోవడానికి ప్రత్యేకమైన చర్యలు యాజమాన్యం తీసుకోవాలి.చక్రి సంస్మరణ సభలో కార్మిక సంఘాల నేతల వెల్లడి..తేదీ 30:06:2025 నాడు ఆర్ జి 1డివిజన్ పరిధి గోదావరి గెస్ట్ హౌస్ లో పనిచేస్తూ..ప్రమాదంలో మరణించిన చక్రి అనే కాంట్రాక్ట్ కార్మికుని సంస్మరణ సభ జరిగింది.ముందుగా చక్రి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. సంతాప సూచకంగా..రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది.ఈ సందర్భంగా పాల్గొన్న కార్మిక సంఘాల నేతలు ఏఐటీయూసీ నాయకులు ఎం.ఏ గౌస్,టి యు సి ఐ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు తోకల రమేష్,ఆల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కన్వీనర్ శనిగల శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ...గెస్ట్ హౌస్ కాంట్రాక్ట్ కార్మికుడు చక్రి ప్రమాదంలో మరణించడం పట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాము. కాంట్రాక్ట్ కార్మికులను ఆదుకోవడానికి సింగరేణి యాజమాన్యం చర్యలు తీసుకోవాలని, కోరుతున్నాం.సింగరేణి యాజమాన్యం హెచ్ డి ఎఫ్ సి బ్యాంకుతో..చేసుకున్న ఒప్పందాన్ని అమలు చేయాలని ఇన్సూరెన్స్ ను వర్తింపజేయాలని కోరుతున్నాం.సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులను ఆదుకునేందుకు యాజమాన్యం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వారి కుటుంబాలను ఆదుకోవడానికి ముందుకు రావాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఇంకా ఈ సంస్మరణ సభలో కార్మికులు లక్ష్మణ్,సూరిబాబు, అబీబ్,రవీందర్, తిరుపతమ్మ,లత, రాజేష్,సరోజన, స్వరూప,తదితరులు పాల్గొన్నారు.

# పెద్ది పెంటయ్యను సన్మానించిన బాధిమి శివకుమార్



జడ్చర్ల మే 30, (నిజం చెపుతాం)జడ్చర్ల వాస్తవ్యులు శ్రీ పెద్ది పెంటయ్య గారు తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు సంఘం ప్రధానకార్యదర్శిగా ఎన్నిక అయిన శుభసందర్బంగా బాద్మి శివకుమార్ ఆధ్వర్యంలో సన్మానము చేయడం జరిగిందికార్యక్రమంలో శ్రీయుతులు ఆలంపల్లి మనోహర్ మంచన వితలయ్యఅయ్యన్నముట్ప్పూర్ రవీందర్ అమరవాదివిశ్వనాదం బొడ్ల విజయకుమార్ కరకాల కృష్ణారెడ్డి కాలారు జనార్ధన్ కొక్కల్ల కృష్ణయ్య ఆగీరు కుమారస్వామిఎలిశెట్టి జగదీశ్వర్లు పాల్గొని తమ ఆశీస్సులు అందజేశారు

# కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్



రామగుండం జూన్ 30, (నిజం న్యూస్) జూలై 9 న జరిగే దేశ వ్యాప్త సమ్మె ను సింగరేణి లో జయప్రదం చేయండి సింగరేణి జేఏసీ సంఘాల నాయకులుకేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్ల ను రద్దు చేయాలని,పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ జూలై 9 న జరిగే దేశ వ్యాప్త సమ్మె ను సింగరేణి లో జయప్రదం చేయాలని సింగరేణి జేఏసీ సంఘాలైన ఏఐటియుసి,ఐఎన్టీయుసి, సిఐటియు టిబిజికేఎస్ మరియు ఐఎఫ్టీయు సంఘాల నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, ఎస్.నర్సింహారెడ్డి,తుమ్మల రాజారెడ్డి,మాదాసు రాంమూర్తి,కే.విశ్వనాథ్ లు కార్మికుల ను కోరారు. సోమవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన ప్రెస్ మీట్ లో వారు పాల్గొని మాట్లాడుతూ...కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం మూడవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని వారు ఆరోపించారు.ముఖ్యంగా దేశం లో బ్రిటీష్ వారి పాలనలో కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి అమలు చేయాలని చూస్తుందని వారు విమర్శించారు.నాలుగు లేబర్ కోడ్ లు ఒక వేళ సింగరేణి లో అమలు చేస్తే, హక్కులకు భంగం కలిగి, కార్మికుల కు తీరని నష్టం జరుగుతుందని వారు పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలనుకుంటున్న కొత్త లేబర్ కోడ్ లను ఉపసంహరించుకోవాలని, బొగ్గు గనుల వేలం ఆపి కోల్ ఇండియా,సింగరేణి సంస్థ కు కేటాయించాలని, ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకం,ప్రైవేటీకరణ విధానాలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ కేంద్ర కార్మిక సంఘాలు, ఫెడరేషన్ లు మార్చి మార్చి 18 న న్యూఢిల్లీ లో సమావేశమై మే 20 న ఒక రోజు సమ్మె కు దేశ వ్యాప్తంగా చేయాలని పిలుపునిచ్చాయని, కాని దేశంలో యుద్ధ పరిస్థితుల దృష్ట్యా దేశ రక్షణ ముఖ్యం కాబట్టి,వాయిదా వేసి,తిరిగి జూలై 9 న దేశ వ్యాప్తంగా సమ్మె చేయాలని పిలుపునివ్వడం జరిగిందని వారు పేర్కొన్నారు.నాలుగు లేబర్ కోడ్ ల అమలు ఉపసంహరించుకోవాలని దేశ వ్యాప్తంగా కార్మిక వర్గం ఆందోళన చేస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం పెడ చెవిన పెడుతుందని వారు విమర్శించారు.కనుక 44 కార్మిక చట్టాలను యథావిధిగా అమలు చేయాలని,నాలుగు కొత్త లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ..సింగరేణి లో కూడా జూలై 9 న,జరిగే దేశ వ్యాప్త సమ్మె ను జయప్రదం చేయాలని వారు కార్మిక వర్గాన్ని కోరారు.ఇంకా ఈ సమావేశంలో జేఏసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల కార్యక్రమంలో పాల్గొన్న పెదపూడి మండల అధికారులు



నిజం పత్రిక స్పెషల్ బ్యూరో(కాకినాడ జిల్లా): కాకినాడ జిల్లా, పెదపూడి మండలం లో సోమవారం సంపర సెక్టర్ ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీ పద్మావతి సంపర..... కాండ్రేగుల గ్రామంలో ప్రభుత్వం వారు పోషన్ వాటిక కార్యక్రమం నిర్వహిస్తున్న విషయం స్థానిక గ్రామస్థులకు తెలిసిందే......ఈ పోషణ వాటికలు రెండు సెంట్లు కానీ, ఒక సెంటు గాని స్థలము అంగన్వాడీలు సమకూర్చుకుని అందులో ఎన్ ఆర్ ఈజి ఎస్ కార్యక్రమం లో భాగంగా ఫీల్డ్ అసిస్టెంట్లు సహాయంతో ఆకుకూరలు, కూరగాయలు, వర్మి కంపోస్ట్ ద్వారా పండించి అంగన్వాడి సెంటర్లో ఉన్న పిల్లలకు బాలింతలకు గర్భిణీలకు స్వచ్ఛమైన ఆరోగ్యకరమైన పురుగుమందులు లేని రసాయనకు, ఎరువులు లేని మంచి ఆకుకూరలు, కాయగూరలు పండించి అంగన్వాడి సెంటర్లో చిన్నారులకు వండి పెట్టడం, అలాగే బాలింతలకు గర్భిణీలకు పంపిణీ చేయడం జరుగుతుందని,సోమవారం సూపర్వైజర్ పద్మావతి తెలిపారు. సంపర గ్రామం అంగన్వాడీ వర్కర్ వీరలక్ష్మి కాండ్రేగుల గ్రామం అంగన్వాడి వర్కర్ నూక పాప కలిసి మంచి గోంగూర,ములక్కాడలు తీసుకొని పెదపూడి మండల తాసిల్దార్ సీతాపతి రావుకి, మండలాభివృద్ధి అధికారి కొవ్వూరి నరేంద్ర రెడ్డికి, డిప్యూటీ ఎంపీడీవో మేడపాటి సత్యనారాయణ రెడ్డికి ఇవ్వడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ పోషన్ వాటిక కార్యక్రమం ఎంతో..... మంచి కార్యక్రమ%శీ% అని స్థలాలు సమీకరించుకున్న అన్ని అంగనవాడి సెంటర్ లో కూడా ఇలాంటి ప్రకృతి సిద్ధమైన ఆకుకూరలు కూరగాయలు ఏ విధమైనటువంటి ఎరువులు, పురుగుమందులు వాడకుండా పండిస్తున్నటువంటి అంగన్వాడి వర్కర్స్ కు ఆయా లకు, ఐసిడిఎస్ సూపర్వైజర్ సహకాలనిరించాని ఈ సందర్భంగా పెదపూడి ఎంఆర్ఓ పేర్కొన్నారు. వారికిప్రాజెక్ట్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ జ్యోతి వారిని, తాసిల్దార్ వారు,ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవో అభినంధనలు తెలిపారు.

## వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బాపట్ల ఎమ్మెల్యే



బాపట్ల( నిజం చెపుతాం )బాపట్ల పట్టణంలోని 4వ వార్డులో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు గారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి,పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, పరిశా రమేష్ గౌడ్ తదితరులుపాల్గొన్నారు.

# చెరువు కాల్వల మరమ్మతుపై అలసత్వం వీడి వెంటనే పనులు చేపట్టండి..




బయ్యారం:జూన్. 30(నిజం చెపుతాం)బయ్యారం పెద్ద చెరువు కాలువల మరమ్మతు విషయంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, సిపిఎం మండల కార్యదర్శి నంబూరి మధులు విమర్శించారు. మండలం లోని బయ్యారం పెద్ద చెరువు కాలువలను రైతులతో కలిసి కోటగడ్డ సమీపంలో తునికి కాల్వను రైతులతో కలిసి సందర్శించిన వారు ఈసందర్భంగా మాట్లాడుతూ కాల్వలకు గండ్లు పడి కాల్వలలో పిచ్చి చెట్లు గడ్డి పెరిగి నీళ్ళు వచ్చే పరిస్థితి లేకుండా పోయిందని అన్నారు. వర్షాలకు ముందే గండ్లు పూడ్చాల్సిన బాధ్యతను అధికారులు విస్మరించారని, ఇప్పుడు వర్షాలు పడటంతో కాలువలలో నిలువెత్తు పిచ్చి చెట్లు, గడ్డి పెరిగి కాలువలు అడవిలా తయారయ్యాయని వారన్నారు. రైతులు, రైతు సంఘాలు కాలువల మరమ్మత్తు విషయమై పదే పదే అధికారులను కలిసి మొరపెట్టుకుంటున్నా, ఆందోళనలు చేస్తున్నా అధికారులకు, ప్రజాప్రతినిధులకు చీమకుట్టినట్టు కూడా లేదని వారు అన్నారు.వర్షాలకు ముందే చేయాల్సిన కాల్వల పనులు సకాలంలో చేయకుండా చెరువు అలుగు పడి కాల్వల నిండా నీరు చేరిన తర్వాత జేసీపీలతో పనులు చేయటం వలన ఎలాంటి వుపయోగం వుండదన్నారు. ఇప్పటికైనా వెంటనే కాల్వలలో కలుపు మందు పిచికారీ చేయించి,గండ్లు పూడ్చాలని వారు డిమాండ్ చేశారు.ఏప్రిల్ మేనెలల్లో ఉపాది హామీ పథకంలో కాల్వల పనులు చేసి వుంటే ఇలాంటి దుస్థితి దాపురించేది కాదని వారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేయవలసి వస్తుందని వారు హెచ్చరించారు.ఈకార్యక్రమంలో చెరువు ఆయకట్టు రైతుసంఘం మాజీ అధ్యక్షులు నూతక్కి భూషణ్ రావు, ఆయకట్టు రైతులు మాధంశెట్టో నాగేశ్వరరావు, నూతక్కి మధుసూధనరావు,గోగినేని రాజబాబు,నంబూరి రామకృష్ణ,బ్రహ్మానందం, వేములపల్లి రాజు,నర్సింహారావు, శేషగిరి తదితరులు పాల్గొన్నారు..

# బందరు పట్టణంలో ఆపరి శుభ్రత విలయ తాండవం



**- దిగజారుతున్న పారిశుధ్యం**
**- స్పందించని కార్పొరేషన్ అధికారులు**

మచిలీపట్నం, జూన్ 30,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో.కృష్ణా జిల్లా ప్రధాన కేంద్రం మచిలీపట్నంలో నానాటికీ పారిశుధ్యం దిగజారి పోతోంది.అధికారుల పర్యవేక్షణ లోపం ప్రజలకు శాపంగా మారింది.పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందాన పేరుకు జిల్లా కేంద్రం అయినప్పటికీ పారిశుధ్యం అత్యంత ఘోరంగా ఉంటోందని ప్రజలు ఆరోపిస్తున్నారు.పట్టణంలో ఎక్కడ చూసినా చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి ప్రజలు మండి పడుతున్నారు.అధికారుల మాటలకు, చేతలకు మధ్య అసలు పొంతనే ఉండటం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. క్షేత్ర స్థాయిలో కార్పొరేషన్ అధికారుల పర్యవేక్షణ లోప భూయిష్ఠంగా ఉంటోందని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ప్రజల ఆగ్రహంలో,అసంతృప్తి వ్యక్తం చేయటంలో ఎటు వంటి తప్పు లేదు.ఎందు కంటే పట్టణంలో అంతర్గత రహదారులే కాదు ప్రధాన వీధులు సైతం పరమ అధ్వాన్నంగా కనపడుతున్నాయి.మొన్నటి వరకు వేసవి కాలం కనుక ఏదో విధంగా కొట్టుకు వచ్చాము.ఐతే వర్షాకాలం ప్రారంభ మయ్యింది.ఇప్పుడిప్పుడే వర్షాలు కురుస్తున్నాయి.రాబోయే కాలంలో ముసురు పట్టే పరిస్థితులు తలెత్తుతాయి.మరి అప్పుడు ఏమి చేయాలి.కాస్త చినుకులు పడితేనే పట్టణంలో పారిశుధ్యం అంతంత మాత్రంగానే వుంటోంది.భారీ వర్షాలు పడితే ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.కొన్ని ప్రాంతాల్లో చెత్త కుప్పలను తొలగించడంలో పారిశుధ్య సిబ్బంది అలసత్వం వహిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.రోజులు తరబడి చెత్త అక్కడే ఉంటోందని ఆరోపిస్తున్నారు.కార్పొరేషన్ అధికారుల నిర్లక్ష్య వైఖరి పట్ల ప్రజలు మండి పడుతున్నారు.కమిషనర్ పట్టణంలో పారిశుధ్యాన్ని పర్యవేక్షించ లేకపోతున్నారని ,అందుకే పారిశుధ్యం గాడితప్పిందని ధ్వజమెత్తుతున్నారు. ఉన్నత స్థాయి అధికారులు క్షేత్ర స్థాయి పర్యవేక్షణ లేకపోతే పారిశుధ్యం ఎంత అధ్వాన్నమో బందరు పట్టణాన్నిచూస్తే అర్థ మవుతోంది.రోడ్ల వెంబడి వ్యాపారస్తులు వేసే చెత్త వల్ల మరి కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయి.నిర్లక్ష్యంగా చెత్తను రోడ్లపై పారవేస్తున్నారు.దీనిని నియంత్రించే విషయంలో కార్పొరేషన్ అధికారులు పూర్తిగా విఫ లమవుతున్నారు.దానికి తోడు పట్టణంలోని 50 వార్డుల్లో 44 వార్డులు వైసిపి కార్పొరేటర్ల ప్రాతినిధ్యం ఉంది.కానీ పై స్థాయిలో తెలుగుదేశం పార్టీ అధికారంలో వుంది.దీనికారణంగ చాలా వార్డుల్లో వైసిపి కార్పొరేటర్లు తమ తమ వార్డుల్లో అంటీ ముట్టనట్లు వుంటున్నారన్న ఆరోపణలు లేకపోలేదు.దానికి తోడు మొన్నటి వరకు పెత్తనం సాగించిన వైసిపి కార్పొరేటర్లు,నేడు కార్పొరేషన్ అధికారులు ,క్రింద స్థాయి సిబ్బంది మాట వినటం లేదని ఆగ్రహంతో ఉన్నారు.సహజంగానే ఎవరు అధికారంలో ఉంటే వారి మాట వినటం ఆనవాయితీ.దానితో వైసిపి కార్పొరేటర్లు తమ వార్డులపై దృష్టి పెట్టడం లేదన్న వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి.ఇప్పుడు అంతా అధికార పార్టీ నేతలే వార్డుల్లో చక్రం తిప్పుతున్నారు అని వైసిపి కార్యకర్తలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.కానీ పారిశుధ్యాన్ని పర్యవేక్షించాల్సిన అధికారులు ఎక్కడా అంటే సమాధానమే లేదు.ప్రకటనలకే పరిమితం అవుతున్నారు. దీనికారణంగానే పట్టణంలో పారిశుధ్యం గాదితప్పింది.వచ్చే వార్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని కార్పొరేషన్ కమీషనర్ పారిశుధ్యాన్నీ మెరుగు పరచడానికి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# జర్నలిస్ట్ కుటుంబంలోని విద్యార్థులకు ఫీజు రాయితీ కల్పించాలి.... బాపట్ల ప్రెస్ క్లబ్




బాపట్ల ( నిజం చెపుతాం ) జర్నలిస్ట్ కుటుంబాలకు సంబంధించిన విద్యార్థులకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ కార్యదర్శి బత్తుల యజ్ఞ సురేష్ కోరారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు జిల్లా రెవిన్యూ అధికారికి ఫీజు రాయితీ కల్పించాలని కోరుతూ వింత పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అక్రిడేషన్ పొంది మీడియా రంగంలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం రాయితీ కల్పిస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. జర్నలిస్టుల పిల్లలు ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న తరుణంలో ఫీజులు అధికంగా ఉండి ఏటువంటి జీతభత్యాలు లేకుండా మీడియా రంగంలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఆర్థిక భారం కలగకుండా రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం రాయితీ ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.గత సంవత్సరం కూడా రాయితీ కల్పించారని ఈ సంవత్సరం కూడా రాయితీ కల్పించి జర్నలిస్టులకు ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు

# ఈ-సెట్ కౌన్సెలింగ్ పై మాజీ సీఎం జగన్ ఎక్స్ ట్వీట్ హాస్యాస్పదం-మొవ్వ శరత్ చంద్ర

బాపట్ల (నిజం చెపుతాం )వై.సి.పి ఎమ్మెల్యే వై.ఎస్.జగన్ రెడ్డి పబ్జీ గేమ్ ఆడటం వల్ల చిప్ పోయింది అని ఈసెట్ కౌన్సెలింగ్ ఎప్పుడు జరుగుతుందో తెలియకుండా జాప్యం జరిగిందంటూ చేసిన వ్యాఖ్యలు జగన్ అవివేకానికి నిదర్శనం.జగన్ హయంలో ఈ సెట్ కౌన్సిలింగ్ 2022లో సెప్టెంబరులో, 2023లో జులై ఆఖరుకు కౌన్సెలింగ్ పూర్తి చేశారు.ఎన్డీయే కూటమి ప్రభుత్వం జూలై మూడో వారంలోపు ఈ సెట్ కౌన్సిలింగ్ నిర్వహిస్తుంది. రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కి విద్యార్థుల భవిష్యత్తే ముఖ్యం.

విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి విద్యా వ్యవస్థలో వినూత్న మార్పులకు శ్రీకారం చుట్టారు. మంత్రి నారా లోకేష్ నిబద్ధతకు నిదర్శనం ప్రభుత్వ పాఠశాల గేట్లకు నో అడ్మిషన్లు బోర్డులు కనిపించటం.మంత్రి నారా లోకేష్ విద్యావ్యవస్థలో తీసుకున్న మార్పుల వల్ల విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెరిగింది.రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో మెగా పేరెంట్- టీచర్ మీట్ నిర్వహించిన విజయవంతం చేసి

